# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 8-01-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:359 | పేజీలు: 4 | వెల: రూ.1/-


I Can Do Anything In This World Because I Have Attitude In My Blood

## విజయవాడ-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే..

బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణంలో భాగంగా ఏపీలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సృష్టించింది. ఇది భారత్‌కు, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని సీఎం చంద్రబాబు తెలిపారు. "బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ (ఈసీ-544+)లో మే/ం రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఎన్‌హెచ్ఏఐ 24 గంటల్లోనే 28.95 లేన్-కిలోమీటర్ల పొడవున,



## ఫ్రాన్స్ అధ్యక్షుడు నన్ను బతిమాలాడాడు

- రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యలు
- ఔషధ ధరల పెంపు విషయంలో ప్రాధేయపడినట్లు వెల్లడి

ఒకానొక సందర్భంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ తనను ప్రాధేయపడ్డారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఔషధ ధరల పెంపు గురించి ప్రస్తావిస్తూ మేక్రాన్‌ను ఆయన హేళన చేశారు. "ప్లీజ్, డొనాల్డ్ ట్రంప అంటూ మేక్రాన్ తనను బతిమాలారని రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించారు. గతంలో ఇరువురి మధ్య జరిగిన సమావేశాన్ని ఆయన ప్రస్తావించారు.ఫ్రాన్స్ ఔషధ ధరలను మూడింతలు పెంచాలని తాను మేక్రాన్‌ను కోరినట్టు, అయితే ఆయన తొలుత అందుకు అంగీకరించలేదని ట్రంప్ తెలిపారు.



### కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లకు
## సర్పంచ్ ఎన్నికలు

- ఖమ్మం జిల్లా మంత్రులపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్‌లను గెలుచుకుందని వెల్లడి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,జనవరి7 ,(నిజం చెపుతాం)**
ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

### రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన
## కార్పొరేటర్లు

- ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు
- తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి



ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విదితమే. ఈరోజు మరో ముగ్గురు కార్పొరేటర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్పొరేటర్లు ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవిలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఇదివరకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మ, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి కూడా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్పొరేటర్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### కేపీహెచ్‌బీ వేంకటేశ్వరస్వామి
## ఆలయంలో చోరీ

- సర్దార్ పటేల్ నగర్‌లో ఉన్న ఆలయంలో చోరీ
- అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు
- రూ. 50 లక్షల విలువైన వెండి ఆభరణాల చోరీ

**హైదరాబాద్,జనవరి7,(నిజం చెపుతాం)**
హైదరాబాద్ నగరంలో మరోసారి ఆలయ చోరీ ఘటనతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. అర్ధరాత్రి వేళలో దుండగులు గుడి లోపలికి చొరబడిగర్భగుడి తాళాలను పగులగొట్టి స్వామివారి వెండి ఆభరణాలను ఎత్తుల్లిపోయారు.

## భారత్-బంగ్లా క్రికెట్ వైరం..

- బీపీఎల్ నుంచి తప్పుకున్న భారత యాంకర్
- భారత్-బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య తీవ్రమైన వివాదం
- బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ యాంకరింగ్ ప్యానెల్ నుంచి తప్పుకున్న రిధిమ పాఠక్




భారత్, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుల మధ్య రాజుకున్న వివాదం మరింత ముదురుతోంది. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) యాంకరింగ్ ప్యానెల్ నుంచి భారత ప్రముఖ ప్రెజెంటర్ రిధిమ పాఠక్‌ను తొలగించారని వచ్చిన వార్తలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే, ఈ వార్తలను రిధిమ ఖండించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తనంతట తానే ఈ టీ20 లీగ్ నుంచి వైదొలిగినట్లు ఆమె స్పష్టం చేశారు.

## 'ఐబొమ్మ' రవి బెయిల్ పిటిషన్ కొట్టివేత

- బెయిల్ కోసం నాంపల్లి కోర్టులో రవి పిటిషన్
- రవికి విదేశీ పౌరసత్వం ఉందని కోర్టుకు తెలిపిన పోలీసులు
- బెయిల్ ఇస్తే విదేశాలకు పరారయ్యే అవకాశం ఉందని వెల్లడి




బొమ్మ రవికి నాంపల్లి కోర్టులో చ్చుదురైంది. బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన కోర్టు.. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను తోసిపుచ్చింది. సినిమా పైరసీ వెబ్ సైట్ 'ఐబొమ్మ' వ్యవహారంలో సైట్ నిర్వాహకుడు ఇమంది రవిని అరెస్టు చేసిన పోలీసులు.. సైబర్ క్రైమ్ చట్టాల కింద ఐదు కేసులు నమోదు చేశారు.



### చైనాలో మంచు
## సునామీ

గడ్డకట్టిన నది ఉన్నట్టుండి ఉప్పొంగింది.. మంచు కరిగి ప్రవాహాన్ని ముంచెత్తింది. శీతాకాలం కావడంతో పూర్తిగా మంచు పేరుకుపోయిన నదిని చూసేందుకు వచ్చిన పర్యాటకులు భయాందోళనకు గురయ్యారు. చైనాలోని జిన్ జియాంగ్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు దీనిని 'మంచు సునామీ'గా అభివర్ణిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

### కుక్క ఏ మూడ్‌లో ఉందో
## ఎవరూ ఊహించలేరు

- కరిచినా, కరవకున్నా కుక్కల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాఖ్య
- వీధుల్లో, స్కూల్స్, విద్యా సంస్థల పరిసరాల్లో కుక్కలు ఉండాల్సిన అవసరమేంటని ప్రశ్న
- వీధి కుక్కల కేసు విచారణలో సుప్రీం కీలక వ్యాఖ్యలు



వీధి కుక్కలు ఎప్పుడు కరుస్తాయనే విషయం ఎవరూ ఊహించలేరని, వాటి మూడ్ ను అర్థం చేసుకోలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ వాహనాలకు అడ్డుపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని గుర్తుచేసింది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వీధి కుక్కలను షెల్టర్ హోంలకు తరలించాలంటూ గతంలో ఇచ్చిన ఆదేశాలపై దాఖలైన పిటిషన్ ను ధర్మాసనం ఈ రోజు విచారించింది.ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. వీధుల్లో తిరిగే కుక్క కరుస్తుందని భావించినపుడు స్థానికులు అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అధికారులు ఆ శు నకాన్ని తీసుకువెళ్లి స్టెరిలైజ్ చేసి వదిలిపెడతారని అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. స్టెరిలైజ్ చేశాక మనుషులను కరవకుండా వాటికి కౌన్సిలింగ్ ఇవ్వాలని చెప్పడం మర్చిపోయినట్టున్నారని వ్యాఖ్యానించింది. మనుషులను కరవడం మాత్రమే కాదు.. వీధుల్లో కుక్కలు పరిగెత్తడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ధర్మాసనం గుర్తు చేసింది.ప్రమాదం జరిగాక చికిత్స తీసుకోవడం కన్నా ముందే జాగ్రత్త పడడం మంచిదని ధర్మాసనం అభిప్రాయపడింది.




# 18న జరిగే శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి

**-ముఖ్య అతిథులుగా తెలంగాణ సిఎం ఎ రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా రాక**

**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్:జనవరి 7 నిజం చెపుతాం ఈ నెల 18న జరిగే శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని గోవిందాపురం(ఎల్)లో ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహాక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు, విజయాలు సాధించిందని అన్నారు దున్నేవాడికే భూమి, భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు నడిపిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. నిజాం నిరంకుశ పాలనలో కాసిం రజ్వీ, రజాకారులు, దేశముఖు, జమీందారులు, భూస్వాములు జరిపిన అమానుష కాండలో 4500 కమ్యూనిస్టులు నెలకొరిగారన్నారు. సిపిఐ పోరాట మటిమతో రజాకారుల పాలన నుంచి 3000 గ్రామాలకు విముక్తి కలిగిందని, 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. అటువంటి పోరాటాలు నిర్వహించిన గ్రామాలలో గోవిందాపురం(ఎల్)కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. సంపూర్ణ స్వాతంత్రం తీర్మానం ప్రవేశ పెట్టిన మొదటి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషిందన్నారు. ప్రభుత్వాలు కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజల పక్షన నిలిచేది సిపిఐ అన్నారు. జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో జరిగే భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ ముగింపు ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్రెడ్డి, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, ఆయా దేశాల, రాష్ట్రాల కార్యదర్శులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, మండల కార్యవర్గ సభ్యులు ఆైన పవన్,యర్రగాని వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ యూత్ నాయకులు జక్కుల నిఖిల్ తదితరులున్నారు.

# గిరిజన గడ్డపై జాతీయ క్రీడా మహెూత్సవం







**- మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి సీతక్క**

**- భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీఓ రాహుల్**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నేతృత్వంలో**

**- 69వ ఎస్ జి ఎఫ్ అండర్‌ఉ17 జాతీయ కబడ్డీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి; సత్యనారాయణ పినపాక మండలం జనవరి 7 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక మండలం ఏడూర్ల బయ్యారం గ్రామంలో జాతీయ స్థాయి క్రీడా వైభవం కనువిందు చేసింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం వేదికగా 69వ ఎస్ జి ఎఫ్ అండర్‌ఉ17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించబడింది. గిరిజన ప్రాంతంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలు జరగడం జిల్లా, రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీఓ రాహుల్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులకు విద్యార్థులు, యువకులు ఘన స్వాగతం పలుకుతూ నిర్వహించిన భారీ ర్యాలీ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడాకారుల ఉత్సాహం, ప్రేక్షకుల సందడి, కబడ్డీ ఆటలో కనిపించిన నైపుణ్యం గ్రామీణ ప్రాంతానికి జాతీయ స్థాయి క్రీడా సంస్కృతిని పరిచయం చేసింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో క్రీడలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, గ్రామీణ యువత క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పినపాక మండల పరిధిలోని గిరిజన గ్రామంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో క్రీడలపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం, ఆశయాలు మరింత పెరిగాయని వారు పేర్కొన్నారు. ఈ జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ గిరిజన గడ్డపై క్రీడా ప్రతిభకు వేదికగా నిలిచి, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి ఎదగడానికి ప్రేరణగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమైంది.

# పదో తరగతి విద్యార్థులకు తెలుగు హిందీ ఆంగ్లంకు అభ్యాస దీపికలు పంపిణీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 07 ( నిజం చెపుతాం)జాజాపూర్ లో తెలంగాణ ప్రభుత్వము పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు తెలుగు హిందీ ఆంగ్లము అభ్యాస దీపికలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరాలను దృష్టి లో పెట్టుకుని పదవ తరగతి విద్యార్థుల కోసం ఈ అభ్యాస దీపిక తయారు చేయడం జరిగింది ఈ అభ్యాస దీపిక పాఠాలలోని ముఖ్యాంశాలను విద్యార్థులు తేలికగా అర్థం చేసుకునేలా స్వీయ అభ్యాసనానికి అనుకూలంగా రూపొందించబడిందని తరగతిలో బోధనభ్యాసన కార్యక్రమాలు వర్క్ షీట్లు మరియు డిజిటల్ తరగతుల ద్వారా పొందిన జ్ఞానాన్ని మరింత బలపరచడానికి ఈ స్వీయపఠన సామాగ్రి ఉపయోగపడుతుందని ప్రతి పాఠంలోని కవి పరిచయం పాఠ్యంలోని ముఖ్యంశాలు పద్యాలు ప్రతిపదార్థాలు స్వీయ రచన సృజనాత్మకత పదజాలము వ్యాకరణాంశాలు పరిచిత అపరిచిత పద్య గద్యాలు మొదలగు



అంశాలను అవగాహన చేసుకోవడంతోపాటు వాటిని అభ్యాసన చేసేందుకు ప్రశ్నలు కూడా ఇవ్వబడ్డాయి వీటి ద్వారావిద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సులభంగా సంసిద్ధులు కావచ్చు

ఈ అభ్యాస దీపికలు ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకానికి ప్రత్యామ్నాయంగా కాకుండా సహకారిగా వినియోగిస్తూ విద్యార్థులకు తగిన సూచనలు ఇస్తూ దిశనిర్దేశం చేయాలి ఇందులో గల అభ్యాసాలు విద్యార్థులు స్వయంగా చేసేలా ప్రోత్సహించాలి ఈ అభ్యాస దీపిక వల్ల విద్యార్థులు ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మధు విజయ మధుసూదన్ భాను ప్రకాష్ లక్ష్మణ్ ప్రతాప్ శశిరేఖ శిరీష మంగళ నిర్మల శ్రీదేవి రఘురాం రెడ్డి మరియు వెంకటేష్ పాల్గొన్నారు

# ఉరుకొండ మండల్ కల్వకుర్తి డివిజన్లో కలపాలి

ఊరుకొండ మండల్ జనవరి 7 నిజం చెపుతాంకల్వకుర్తి రెవెన్యూ డివిజన్ కు కూత పెట్టు దూరంలో ఉన్న ఊరుకొండ మండలాన్ని తీసుకొని పోయి జడ్చర్ల రెవెన్యూ డివిజన్ నూతనంగా ఏర్పాటు చేసి నా ఊరుకొండ మండలాన్ని జడ్చర్లలో కలపాలని. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నిన్న అసెంబ్లీలో మాట్లాడిన మాటలు విడ్డూరంగా ఉన్నాయి ఎమ్మెల్యే ఏ స్వార్థం కొరకు మాట్లాడిందో అర్థం కావడం లేదు ఆనాడు ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం కొరకు , ప్రజాభిప్రాయ సేకరణ మేరకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి అమర నిరాహార దీక్ష చేపట్టి అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ సాధించుకొని, ఊరుకొండ గేటు పైన అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాల ద్వారా 16 గ్రామ పంచాయతీల తీర్మానాల మేరకుఆనాటి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ , లక్ష్మారెడ్డి మండలాన్ని సాధించుకోవడం జరిగింది.కష్టపడి ఉద్యమాలు చేసి సాధించుకున్న మండలాన్ని తమ సొంత ప్రయోజనాల కొరకు జడ్చర్ల లో కలపాలని మాట్లాడుతున్నారు.ఇప్పటికే ఊరుకొండ మండల ప్రజలుజడ్చర్లకు ఓటు వేసి కల్వకుర్తి లీడర్ల తోటి పనిచేయించుకోవడం చాలా బాధాకరంగా ఉందిఊరుకొండ మండల ప్రజలకు కల్వకుర్తి అతి దగ్గరలో 10 కిలోమీటర్ల దూరంలో ఉంది 0జడ్చర్ల 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నది



ప్రతినిత్యం కల్వకుర్తికి ఉర్కొండ మండల ప్రజలు రోజుకు మూడు సార్లు నాలుగు సార్లు వాళ్ల అవసరాల కొరకు వస్తూ పోతూ ఉంటారు ప్రజల సౌకర్యార్థం కల్వకుర్తి లోనే రెవెన్యూ డివిజన్లో ఉర్కొండ మండలం ఉండాలి కొత్తగా ఏర్పడే జిల్లా కల్వకుర్తిలో మా ఊరుకొండ మండలం కూడా ఉండాలి ఇందులో ఎలాంటి మార్పులు చేర్పులు జరుగుతే ఊరుకునేది లేదు మళ్లీ ఉద్యమాలతోటి మా మండలాన్ని జడ్చర్లలో కలపకుండా ఎంతైనా పోరాటం చేస్తామని గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తాడెం చిన్న, అరవింద్ గౌడ్, కొమ్మగోని వెంకట్ గౌడ్ . పాల్గొన్నారు.

# గురుకులాల అప్లికేషన్‌లకు అండగా లావణ్య శివకృష్ణ

**- ఉచిత ఆన్లైన్ సేవలతో పేద విద్యార్థులకు భవిష్యత్తు బాట**


**- గురుకులాల అప్లికేషన్ సేవలు పూర్తిగా ఉచితం**

**- గ్రామీణ, పేద విద్యార్థులకు పెద్ద ఊరట**

**- రోజూ పలువురు విద్యార్థులకు సేవలు**

**- సేవాభావానికి చిరునామాగా బోనకల్ గ్రామపంచాయతీ 9.వ వార్డ్ నెంబర్ లావణ్య శివకృష్ణ దంపతులు**

**- అభినందించిన బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, కొండ**



బోనకల్ :జనవరి 7 నిజం చెపుతాం బోనకల్ గ్రామంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందాలనే లక్ష్యంతో, బోనకల్ గ్రామపంచాయతీ 9వ వార్డు మెంబర్ లావణ్య శివకృష్ణ దంపతులు గురుకులాల అప్లికేషన్ ఆన్లైన్ సేవలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ విధానం తప్పనిసరిగా మారడంతో, కంప్యూటర్ అవగాహన లేకపోవడం, ఇంటర్నెట్ సదుపాయాల కొరత కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన లావణ్య శివకృష్ణ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన స్వంత ఖర్చులతో సేవలు అందిస్తున్నారు.

అప్లికేషన్ ఫిల్లింగ్, సర్టిఫిట్ల అప్‌లోడ్, ప్రింట్ అవుట్ వంటి అన్ని ప్రక్రియలను ఎలాంటి ఫీజు తీసుకోకుండా నిర్వహిస్తూ, విద్యార్థులు ఎలాంటి పొరపాట్లు లేకుండా దరఖాస్తు చేసుకునేలా మార్గనిర్దేశం చేస్తున్నారు.ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ సేవల ద్వారా అధికంగా లాభపడుతున్నారు. రోజూ పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు లావణ్య శివకృష్ణ వద్దకు వచ్చి అప్లికేషన్‌లు చేయించుకుంటూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఈ సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ మాట్లాడుతూ...

లావణ్య శివకృష్ణ దంపతులు చేస్తున్న ఈ సేవల వల్ల పిల్లలకు మంచి విద్యా భవిష్యత్తు దక్కే అవకాశం కలిగిందని , ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్కరికి గ్రామపంచాయతీ పరకవర్గం అండగా నిలుస్తుందని, ఈ సేవ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి ర్యాంకులు సాధించి ఉద్యోగ అవకాశాలు రాబట్టుకోవాలని కోరుతూ లావణ్య శివకృష్ణ దంపతులను అభినందించారు. లావణ్య శివకృష్ణ దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటున్నా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు లావణ్య శివకృష్ణ దంపతులను అభినందిస్తూ, ఇలాంటి సేవాభావం కలిగిన వారు సమాజానికి ఆదర్శమని కొనియాడుతున్నారు.

# క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పెద్ద పీఠ:

**-అనిల్ కుమార్ యాదవ్.**



శేరిలింగంపల్లి, జనవరి 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జాతీయ 26 వ ఎస్ ఖ్ ఏ వై ఛాంపియన్స్ గోచిబౌలిలోని బాలయోగి క్రీడా స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయినవి. తెలంగాణ ఎస్ ఖ్ ఏ వై అసోసియేషన్ వారు ఏజీఎస్ ఆఫ్ స్కయ్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా తో కలిసి ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో బాల బాలికలు వివిధ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ విచ్చిసి విజేతలకు బహుమతులు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేసి అవసరమైన ప్రతి అంశంలో కూడా అండగా ఉంటూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమలో టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్, యువజన నాయకులు మహేందర్, మహేష్, వినోద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే యువభారత్ ఫౌండేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నాగారం,జనవరి 07.నిజం చెపుతాం..ఆర్కే యువభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఫౌండేషన్ యూత్ కన్వీనర్ పేరాల చింటూ గ్రామస్తులతో కలిసి బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్కే యువభారత్ ఫౌండేషన్ ద్వారా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా నిరంతర సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా తుంగతుర్తి నియోజకవర్గం, నాగారం మండలం పరిధిలోని ఈటూరు, ఫణిగిరి, మాచిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రజలకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందిస్తూ, సామాజిక సేవలో ముందుండి నడిపిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మూరగుండ్ల జాన్,



ఈదుల బాబు, సూరారం ఉప్పలయ్య, ఈదుల బొందయ్య, బూరుగుల అంజయ్య, ఈదుల ప్రసాద్, బుష్పాక సురేష్తో పాటు ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఫ్రాన్స్ అధ్యక్షుడు తనను ప్రాధేయపడ్డారంటూ ట్రంప్ హేళన

ఒకానొక సందర్భంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ తనను ప్రాధేయపడ్డారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఔషధ ధరల పెంపు గురించి ప్రస్తావిస్తూ మేక్రాన్‌ను ఆయన హేళన చేశారు. "ప్లీజ్, డొనాల్డ్ ట్రంప అంటూ మేక్రాన్ తనను బతిమాలారని రిపబ్లికన్ చట్టసభ సభ్యుల సమావేశంలో ట్రంప్ వ్యాఖ్యానించారు. గతంలో ఇరువురి మధ్య జరిగిన సమావేశాన్ని ఆయన ప్రస్తావించారు.ఫ్రాన్స్ ఔషధ ధరలను మూడింతలు పెంచాలని తాను మేక్రాన్‌ను కోరినట్టు, అయితే ఆయన తొలుత అందుకు అంగీకరించలేదని ట్రంప్ తెలిపారు. దాంతో ఫ్రాన్స్ నుంచి దిగుమతి అవుతోన్న వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో మేక్రాన్ తన డిమాండ్లకు అంగీకరించవలసి వచ్చిందని ట్రంప్ పేర్కొన్నారు.

# బిహార్ మగ కూలీలతో వరి నాట్లు

**- గ్రామీణ మహిళా కూలీలకు పనికరువు**



నాగారం, జనవరి 07.నిజం చెపుతాం...గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు రోజురోజుకు ఉపాధి కష్టమవుతోంది. ఒకప్పుడు వరి నాట్లు, విత్తనం వేయడం, కోత వంటి పనులకు గ్రామాల మహిళా కూలీలే ప్రధాన ఆధారం కాగా,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రభావంతో వ్యవసాయంలో యాంత్రికరణ విస్తృతంగా పెరిగింది. నాట్లు వేయడానికి ట్రాన్స్‌ప్లాంటర్ యంత్రాలు, కోతకు హార్వెస్టర్లు రావడంతో సంప్రదాయ కూలీ పనులకు డిమాండ్ తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బిహార్ మగ కూలీలు తక్కువ కూలీకి ఎక్కువ పని చేయడంతో రైతులు వారిని ప్రాధాన్యంగా వినియోగిస్తున్నారు. పరిశ్రమలతో పాటు వ్యవసాయ రంగంలోనూ ఈ కూలీల వినియోగం పెరగడంతో స్థానిక మహిళా కూలీలకు పని దొరకడం మరింత కష్టంగా మారింది. ఇటీవల పలు ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ పనులకు వరి నాట్లు వేయించేందుకు బిహార్‌కు చెందిన మగ కూలీలను వినియోగించడాన్ని గమనించిన స్థానిక మహిళా కూలీలు ఆశ్చర్యానికి లోనయ్యారు. పక్క పొలాల్లో పనుల కోసం వెతుక్కుంటూ వెళ్తున్న మహిళలు ఈ దృశ్యాన్ని చూసి తమ ఉపాధిపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,వ్యవసాయ యాంత్రికరణతో నష్టపోతున్న కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపాలని పలువురు కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామీణ పేద కుటుంబాల జీవన భద్రత మరింత ప్రమాదంలో పడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారుబిహార్ మగ కూలీలతో వరి నాట్లొ

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారుల సమస్యపై బీజేపీ వినతి



నాగారం,జనవరి 07.నిజం చెపుతాం...ఈటూరు గ్రామంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద దాదాపు 120 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటివరకు లబ్ధి అందకపోవడంపై ఈటూరు బీజేపీ గ్రామ శాఖ స్పందించింది.06-01-2026 తేదీన ఈ విషయాన్ని సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఒక మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా సమస్యను గమనించిన జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అతి త్వరలోనే దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, లబ్ధిదారులకు పథక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగారం మండల అధ్యక్షులు కుంభం కరుణాకర్, మండల కన్వీనర్ కొత్తోజు ఎల్లచారి, మండల కార్యదర్శి బొల్లెద్ల సురేష్, మండల ఉపాధ్యక్షులు కన్నబోయిన రాములు, మండల కార్యదర్శి పేరాల చింటూ,శక్తి కేంద్ర ఇన్‌చార్జి కనెబోయిన సాయిలు, గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు పేరాల భాషతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.విశ్వకర్మ యోజన ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగాలనే ఉద్దేశంతో ఈ వినతి కార్యక్రమం చేపట్టామని బీజేపీ నాయకులు తెలిపారు

# ఘనంగా మై భారత్ స్పోర్ట్స్ మీట్ విజేతలకు ప్రశంస పత్రాలు.






నేరేడుచర్ల, జనవరి 7/నిజం చెపుతాం న్యూస్:పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉ న్నతపాఠశాల నేరేడుచర్ల నందు పీఎంశ్రీ, మై భారత్ "స్పోర్ట్స్ మీటు ఘనంగా నిర్వహించి విజేతలకు మెడల్స్ ఫీల్డ్ మొమెంటోలు ప్రశంస పత్రాలు బుధవారం అందించారు వాలీబాల్, కబడ్డీ,కోకో,షటిల్, రన్నింగ్,తగ్గఫర్ తదితరతల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ముఖ్యఅతిథిగా హాజరై ఆటలు ప్రారంభించిన నేరేడుచర్ల పురపాలిక కమిషనర్ ఏ అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం మానసికోల్లాసానికి వ్యక్తిగత క్రమశిక్షణకు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ జానకి రాములు శౌరి వెంకటేశ్వర్రావు నరసింహారావు అన్నపూర్ణ మాధవి నాగమణి అఫ్రున్ వెంకటరెడ్డి భానుమతి బికోజి రామ్మూర్తి బాలు జానయ్య శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు నగేష్ వినోద్ లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# చిల్లేపల్లిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో.




**- పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ పంపిణీ కార్యక్రమం.**

నేరేడుచర్ల, జనవరి 7/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పి ఆర్ టి యు టి ఎస్ ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల యందు పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారంపంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రిన్సిపల్ అనుకరణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ మండల అసోసియేషన్ అధ్యక్షులు ఎం వెంకటరెడ్డిపాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ దీప్లా నాయక్ మండల ప్రధాన కార్యదర్శి ఎం సైదులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బాలికల మరియు బాలుర సొసైటీలలో ముఖ్యంగా టైం టేబుల్ మార్పిడి గురించి త్వరలోనే మన ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి గారి ద్వార సాధిస్తామని తెలియజేశారు ప్రిన్సిపాల్ అనుకరణ గారు మాట్లాడుతూ మా సొసైటీ లోని టైం టేబుల్ మార్పు మరియు సెలవు దినాల్లో పనిచేసిన దానికి సిసిఎల్ కావాలని సంఘాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మ

నేరేడుచర్ల, జనవరి 7/నిజం చెపుతాం న్యూస్:వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల ఉచిత పశు వైద్య శిబిరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో మేడారం గ్రామం నేరేడుచర్ల మండలం నందు తేది: 07.01.2026 బుధ వారం రోజున ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. మేడారం పరిసర ప్రాంత రైతులు పశుపోషకులు పాల్గొని పశువులకు చికిత్స చేయించుకొని పశు వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఇట్టి శిబిరములో వెటర్నరీ డాక్టర్లు జె. నరేశ్ బి. రవి , ఎన్. శ్రీకాంత్ , ఏ వెంకన్న పాల్గొని పశువులకు గర్భాశయ సమస్యలకు, నులిపురుగులకు చికిత్స చేసి మందులు పంపిణీ జరిగినది.ఈ కార్యక్రమములో వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహ రావు , వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి సభ్యులు నల్లమల్ల రాకేశ్, మేడారం గ్రామపంచాయతి సర్పంచ్ పారెపల్లి సత్యనారాయణ, ఉప సర్పంచ్ పెద్ది సైదులు, మేడారం గ్రామపంచాయతి వార్డ్ మెంబర్లు పల్లె వెంకన్న గోట్టిముక్కల రామకృష్ణ , కట్ట రామ రావు మామిడి వెంకటేశ్వర్లు , రాజీవ్ , గోపాలమిత్ర సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల కార్యదర్శి, పర్యవేక్షకులు సిబ్బంది తదితర సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ ఎన్నికల్లో పట్టిన గతే మునిసిపల్ ఎన్నికల్లో బిజెపికి పట్టేట్టుగా బీసీలు ఉద్యమించాలి

హుజూర్ నగర్ జనవరి 7 నిజం చెపుతాం న్యూస్ బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిజెపికి కేవలం ఐదు శాతం మాత్రమే ఓట్లు వచ్చాయని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపిని ఐదు శాతం ఓట్ల వరకే కట్టడి చేయాలని అందుకు బీసీ జాతి చైతన్యమై ఓటింగ్ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు ఆయన హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బిల్లు ప్రవేశపెడితే అందుకు మద్దతు తెలిపిన బిజెపి తీరా కేంద్రానికి వెళ్లేసరికి బీసీ బిల్లుకు మోకాలు అడ్డి బీసీ బిల్లు ఆమోదం పడకుండా బీసీలకు ద్రోహం చేయడం వలనే ఇటీవల కాలంలో బీసీల ఆగ్రహానికి గురై తెలంగాణ రాష్ట్రంలో ఉప్పుగల్లు కు లేకుండా పోయిందని ముఖ్యంగా హుజూర్నగర్ నియోజకవర్గ మొత్తం కలిపి కేవలం 300 ఓట్లు మాత్రమే సాధించి బొక్క బోర్లా పడిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇదే చైతన్యాన్ని రానున్న మునిసిపల్ ఎన్నికల్లో మరియు కార్పొరేషన్ ఎన్నికలలో బీసీలు చైతన్యవంతంగా ప్రవర్తించాలని బీసీల తో పాటు ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కూడా బీసీలకు అండగా ఉండి బిజెపిని తెలంగాణ రాష్ట్రంలోనూ దేశంలోనూ లేకుండా చేసే విధంగా బలమైన ప్రయత్నం చేయాలని బిజెపి లోని హిందువులలో 90 శాతం హిందువులు బీసీ లేనిని ఆ విషయాన్ని బిజెపి నాయకత్వం మరిచిపోవడం వల్లనే ఈ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని ఆయన హెచ్చరించారు బీసీల పట్ల వ్యతిరేకత ఉంటే ఏం జరుగుతుందో బిజెపి పార్టీ అంతర్మదనం చేసుకోవాలని మొదటి ప్రమాద సూచిక ఎగురవేసిన బీసీల పట్ల బిజెపి వైఖరి ఎలా ఉందంటే ఆ పార్టీలో చర్చించుకుని తక్షణమే బిసి రిజర్వేషన్ బిల్లు షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి లెంపలు వేసుకోవాలని ఆయన హితవు పలికారు

# హుజూర్‌నగర్ ఆంధ్రప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్ నగర్ జనవరి 7 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, గృహనిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ల చేతుల మీదుగా బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ శాఖ ఎం.డి గౌతమ్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పసునూరు మోడల్ స్కూల్ ను మోడల్ స్కూల్ పానల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శన

నాగారం, జనవరి 07.నిజం చెపుతాంనాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ మోడల్ స్కూల్ ను మోడల్ స్కూల్ పానెల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శించారు .పానెల్ ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ కరివిరాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి మరియు టీం మెంబర్స్ సందర్శించారు. ఈ సందర్భంలో అన్ని తరగతులలో ఉపాధ్యాయుల బోధన తీరు పాఠశాల పరిసరాలు మధ్యాహ్న భోజన అమలుతీరు, అకాడమిక్ రికార్డులు ఫైనాన్షియల్ రికార్డులు అన్ని పరిశీలించారు ఈ పరిశీలనలో సంతృప్తి వ్యక్తం చేశారు తదుపరి పాఠశాల అభివృద్ధి కొరకు పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్లూరి చంద్రబాబు మోడల్ స్కూల్ పానెల్ ఇన్స్పెక్షన్ టీం కన్వీనర్ సాయి ఈశ్వరి పెనాల్టీ మెంబర్స్ ప్రసన్నకుమారి సంజీవ్ కుమార్ సైదులు రవికుమార్ అంబేద్కర్ పీర్ సాబ్ ఉపాధ్యాయులు బాలరాజు సోమ సుందర్ లింగరాజు రవి కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ కలింగయ్య మహేష్ లింగయ్య వెంకన్న నరేష్ పిడి మహేష్ సాయిరాం సాధన రాధా విజయలక్ష్మి హసీనా సుమారాణి తిరుమల మరియు విద్యార్థులు పాల్గొన్నారు .



# కళ్యాణ్ లక్ష్మ చెక్కును పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి

నేరేడుచర్ల, జనవరి 7/నిజం చెపుతాం న్యూస్:హుజూర్నగర్ లో మంత్రి ఉత్తమ్ సమక్షంలో బుధవారం నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నెకు చెందిన లబ్దిదారులు గంట లావణ్యకు కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్నవెంకటరెడ్డి నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు,నేరేడుచర్ల మున్సిపాల్జీ చైర్మన్ ప్రకాష్, నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి నేరేడుచర్ల మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి పెంచికల్ దిన్నే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నాగరాజు పెంచికల్ దిన్నే గ్రామ యువ నాయకుడు ఎల్లబోయిన మధు గంట సైదులు ఈ కార్యక్రమంలో పెంచికల్ దిన్నేకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# హైదరాబాద్ కొల్లూరులో సౌత్ ఇండియాలో మొదటి ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ స్కూల్



శేరిలింగంపల్లి, జనవరి 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హెరిజన్ ఎక్స్‌పీరియన్షియల్ వరల్డ్ స్కూల్ ( ఎచ్ ఈ డబ్ల్యూ ఎస్ ) ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ప్రైన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకొని హైదరాబాద్‌లో సౌత్ ఇండియాలో మొదటి ఫిన్నిష్ క్యాంపస్‌ను ప్రారంభించింది. హైదరాబాద్ ఎ జనవరి 7, 2026 ఎ భారతీయ విద్యా రంగంలో విప్లవాత్మక అధ్యాయాన్ని సూచిస్తూ, హెరిజన్ ఎక్స్‌పీరియన్షియల్ వరల్డ్ స్కూల్ ( హెచ్ ఈ డబ్ల్యూ ఎస్ ) ఈరోజు హైదరాబాద్‌లోని కొల్లూరులో సౌత్ ఇండియాలో మొదటి ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించింది. టీసీఎస్ క్లబ్‌లో జరిగిన ఈ భవ్యమైన కార్యక్రమంలో, ప్రపంచవ్యాప్తంగా నంబర్ 1 స్థానంలో ఉన్న ఫిన్నిష్ పెడగాజికల్ మోడల్‌ను తెలంగాణ హృదయభాగంలోకి తీసుకురావాలనే దృష్టిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నాయకులు, ఇన్వెస్టర్లు మరియు ఆరోగ్య నిపుణులు పాల్గొని, రోట్-బేస్డ్ లెర్నింగ్ నుండి ఎక్స్‌పీరియన్షియల్, చైల్డ్-సెంట్రిక్ ఎకోసిస్టమ్‌కు మార్పు అవసరమని నొక్కి చెప్పారు. ప్రారంభోత్సవంలో వినిపించిన స్వరాలు: భవిష్యత్-సిద్ధమైన విద్య, ప్రధాన అతిథులు స్కూల్‌లో "ఇన్నోవేషన్-ఫస్ట్ మైండ్‌సెట్ అవసరాన్ని ఒత్తిచెప్పారు. శ్రీనివాస రావు ఎం (సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఎ మాజీ సీఈఓ, టీ-హబ్): భారతదేశంలో అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్‌ను నడిపిన తన అనుభవం నుండి ఆయన ఇలా అన్నారు, "ఇన్నోవేషన్‌ను ఒకే కాలేజీ కోర్సులో నేర్పలేం; అది ప్రైమరీ స్కూల్ నుండే పిల్లలకు పీల్చే వాతావరణం కావాలి. హెచ్ ఈ డబ్ల్యూ ఎస్ కేవలం స్కూల్ మాత్రమే కాదు; ఇది తర్వాతి తరం గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ల కోసం ఇన్క్యుబేటర్." డా. జోహాన్ స్టోర్‌గార్డ్ (సీఈఓ, ఫైన్ - ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్): గ్లోబల్ భాగస్వామిని ప్రాతినిధ్యం వహిస్తూ ఆయన ఫిన్నిష్ ముఖ్య విలువలను హైలైట్ చేశారు: "ఫిన్లాండ్‌లో మేము కేవలం సబ్జెక్టులు మాత్రమే నేర్పము; పిల్లలకు ఎలా నేర్చుకోవాలో నేర్పిస్తాం. హెచ్ ఈ డబ్ల్యూ ఎస్ తో మా భాగస్వామ్యం హైదరాబాద్‌లోని ప్రతి విద్యార్థికి హై-ట్రస్ట్, లో-ప్రెషర్ వాతావరణంలో ఆనందం మరియు క్యూరియాసిటీ అకడమిక్ ఎక్సలెన్స్‌ను నడిపించేలా చేస్తుంది." గెస్ట్ ఆఫ్ ఆనర్ డిజైన్, గ్లోబల్ స్టాండర్డ్స్ మరియు ఆరోగ్య సమైక్యతను మరింత చర్చించారు: దివాకర్ చింతల (ఫౌండర్, స్టూడియో చింతల): దార్శనిక ఆర్కిటెక్ట్‌గా ఆయన లెర్నింగ్ ఎన్విరాన్‌మెంట్ ప్రాముఖ్యతను గుర్తు చేశారు: "స్కూల్ ఆర్కిటెక్చర్ దాని 'మూడవ టీచర్'. మేము ఈ క్యాంపస్‌ను సింప్లిసిటీ ఫంక్షనాలిటీతో కలిపి డిజైన్ చేశాం, ప్రతి కారిడార్ మరియు క్లాస్‌రూమ్‌లో క్యూరియాసిటీ మరియు ప్రాబ్లమ్-సాల్వింగ్‌ను రేకెత్తిస్తుంది."శ్రీ రైతా మోహెర్ల (వైస్ ప్రెసిడెంట్, పాంగేయా ట్రేడ్): గ్లోబల్ కంపిటెన్స్‌పై దృష్టి పెట్టి ఆమె ఇలా అన్నారు, "గ్లోబల్ మార్కెట్‌లో విజయం సాధించాలంటే, పిల్లలకు బార్డర్లను దాటిన విద్య అవసరం. ఈ ఫిన్నిష్ భాగస్వామ్యం భారతదేశంలో క్వాలిటీ స్కూలింగ్‌కు కొత్త ఇంటర్నేషనల్ బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది."డా. లావణ్య (పీడియాట్రిషియన్): విద్యార్థుల సంక్షేమంపై హైలైట్ చేస్తూ ఆమె జోడించారు, "డాక్టర్‌గా, యువ మనస్సులపై అకడమిక్ ప్రెషర్ ప్రభావాన్ని చూస్తున్నాను. ఫిన్నిష్ మోడల్‌లో మెంటల్ హెల్త్ మరియు ఫిజికల్ యాక్టివిటీపై ఫోకస్ మన విద్యా వ్యవస్థకు అత్యవసరమైన 'ప్రివెంటివ్ మెడిసిన్'."కొల్లూరు, హైదరాబాద్‌కు కొత్త యుగం హెచ్ ఈ డబ్ల్యూ ఎస్ కొల్లూరు క్యాంపస్ 2026-27 అకడమిక్ సెషన్ కోసం తెరుచుకోనుంది, భారతీయ సాంస్కృతిక విలువలను ఫిన్నిష్ ఎక్స్‌పీరియన్షియల్ టెక్నిక్స్‌తో మిళితం చేసిన కరికులమ్‌ను అందిస్తుంది. అడ్వాన్స్‌డ్ టెక్ ల్యాబ్స్ మరియు స్పెషలైజ్డ్ స్పోర్టింగ్ జోన్స్ వంటి వరల్డ్-క్లాస్ సౌకర్యాలతో, స్కూల్ తల్లిదండ్రులను విద్యా భవిష్యత్తును స్వయంగా చూడమని ఆహ్వానిస్తుంది.

## ఘనంగా ఏన్కూర్ ప్రెస్ క్లబ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

నిజం న్యూస్ జనవరి 07 (వైరా నియోజకవర్గ రిపోర్టర్)ఏన్కూర్ మండల కేంద్రంలో బుధవారం ప్రెస్ క్లబ్ ఏన్కూర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను వివిధ శాఖల అధికారులు ఘనంగా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి నరసింహారావు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సంధ్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకురావడంలో ప్రెస్ క్లబ్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులు నైతిక విలువలను పాటిస్తూ వార్తల ప్రచారంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ తుమ్మలపల్లి కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చీరాం నాయక్, మార్కెట్ డైరెక్టర్ శోభన్ నాయక్,




ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధీరావత్ సందీప్ నాయక్, ప్రెస్ క్లబ్ సభ్యులు బి శివ, గోపికృష్ణ, నరసింహారావు, అశోక్ రెడ్డి, ఠాగూర్,రమేష్ రాము, చంద్రశేఖర్, తదితర కార్యాలయల సిబ్బంది పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త సర్పంచులకు పెను సవాల?



**- కోతులు వీధికుక్కల నుండి ప్రజలను కాపాడతారా?**

నిజం న్యూస్ జనవరి 7, (వైరా నియోజకవర్గ ప్రతినిధి): జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలలో స్థానికుల చేత ఎన్నుకోబడి కొత్తగా కొలువుదీరిన కొత్త సర్పంచులకు పెను సవాల్గా వీధికుక్కలు కోతుల బెడద మారింది అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు ఎక్కడ చూసినా రాత్రి పగలు అనే తేడా లేకుండా చలి ఎండ వాన అనే భేదం లేకుండా కోతులు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఆదమరిచి ఉన్న ఇండ్లలోకి దూరి ఏది అందితే అది తీసుకువస్తూ ఉన్న పరిస్థితులు చాలానే ఉన్నాయి అంటున్నారు కొందరు ప్రజలు రాత్రి పగలు వీధికుక్కలు రహదారుల వెంట సంచరిస్తూ పగలు మహిళలను పిల్లలను వృద్ధులను భయభ్రాంతులకు గురిచేస్తూ చీకటిలో అరుస్తూ ఏడుస్తూ ప్రతి ఒక్కరిని భయపెడుతూ ఉన్నవి ఈ సమస్యలను కొత్తగా కొలువుదీరిన సర్పంచులు ఏ విధంగా పరిష్కరిస్తారో పరిష్కరించి ప్రజలకు మేలు చేయాలి అంటూ స్థానిక గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు ఎక్కువ శాతం సర్పంచులు ఎన్నికల్లో కోతులు వీధికుక్కలు బెడద లేకుండా చేస్తాము మమ్మల్ని గెలిపించండి అంటూ గెలిచిన వారే ఎక్కువ శాతం ఉన్నారు అలాంటి సర్పంచులు ఏ విధంగా గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తారో వేచి చూడాలి అంటున్నారు మండల వ్యాప్తంగా ఉన్న కొందరు మేధావులు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నసర్పంచ్ మేకల మేరీ ఆనంద్





అడ్డగూడూరు :జనవరి 7(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామంలో మొన్న జరిగిన ఎలక్షన్లో సర్పంచిగా పోటీ చేసి గెలిచిన మేకల మేరీ ఆనంద్ ఎన్నికల ప్రచారంలో ధర్మారం గ్రామ ప్రజలకు నన్ను సర్పంచిగా గెలిపించండి మీరు నివసిస్తున్న ఈ కంచె చుట్టూ మరియు మందుల చిన మైసయ్య ఇంటి పక్కన ఉన్న మందులరామయ్య ఇంట్లోకి పోవటానికి దారి లేదు ఈ దారి నేను గెలవగానే మట్టి రోడ్డు వేయిస్తా చుట్టూ ఉన్న కంపను తొలగిస్తానని మాట ఇచ్చినారు మాతంగి వెంకన్న ఇంటి దగ్గర నుండి మొదలుకొని మందుల ఉప్పలయ్య ఇంటి వరకు మరియు మాతంగి వెంకన్న ఇంటి నుండి కంచెలకు వచ్చే ఎంట్రన్స్ బాట వరకు కంచె చుట్టూ నాలుగు వైపులా కంప చెట్లను తొలగించి రోడ్డు వేయిస్తానని ఆ ఇచ్చిన మాటని ఈరోజు నిలబెట్టుకున్న ధర్మారం సర్పంచ్ మేకల మేరి ఆనంద్ అక్కడ ఉన్న గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు మరియు మేకల మేరీ ఆనంద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు వారితో పాటు గ్రామ ఉపసర్పంచ్ కత్తుల నరేష్ వార్డు మెంబర్ బూరుగుల మైసయ్య మరియు చెడిపల్లి అంజయ్య మందుల లక్ష్మణ్ బూర్గుల బాబు తదితరులు పాల్గొన్నారు

## మండల ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు గా బబ్బురి సాయి కుమార్

తుర్కపల్లి, జనవరి 07(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండల ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు గా గొల్లగూడెం గ్రమ ఉపసర్పంచ్ బబ్బురి సాయి కుమార్ ఎన్నికయారు. బుధవారం నాడు మండలం కేంద్రంలో ఉపసర్పంచ్ ఫోరమ్ ఎన్నిక సమావేశం నిర్వహించగా బబ్బురి సాయి కుమార్ ని అధ్యక్షులు గా, ఉపాధ్యక్షులు గా ఇస్లావత్ లోక్య నాయక్, వంకరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నాగయిపల్లి శివరములు,కార్యదర్శిగా లావురి సుమన్, కోశాధికారిగా తాటికొండ నర్సింహులు, సహాయ కార్యదర్శిగా గుగులోత్ ఇస్మైల్, కొండబోయిన శ్రీశైలం, రావుల లత మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... మన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అయిలన్న సహకారం తో ఆయా గ్రామాల సర్పంచ్ లు పాలకవర్గం సభ్యుల



సలహాలు సూచనలతో మండలం లోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథం లో నడిపించి నియోజకవర్గం లోనే మొదటి స్థానం లో నిలబెడుతామని అన్నారు.

## సంస్థాన్ నారాయణపురం క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ను ప్రారంభించిన నారాయణపురం ఎస్ఐ జె.జగన్





సంస్థాన్ నారాయణపురం,జనవరి07,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి సంస్థాన్ నారాయణపురం క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 5 ను టోర్నమెంట్.ఈ టోర్నమెంట్ కు స్పాన్సర్లు గా నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముద్దంగుల నరసింహ,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,తో కలిసి ప్రారంభించిన నారాయణపురం ఎస్ఐ జె జగన్.ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీ,లు ప్రస్తుత వార్డు నెంబర్లు,తదితరులు, పాల్గొన్నారు.అనంతరం టోర్నమెంట్ ఎస్ఎన్ పిఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల నాగరాజు,ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5 అధ్యక్షులు కొండ నవీన్ గౌడ్,సభ్యులంతా కలిసి స్పాన్సర్లను,ప్రారంభానికి వచ్చిన ముఖ్య అతిథులను శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,గ్రామ ప్రజలు,మాజీ ప్రజా ప్రతినిధులు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

## వాచ్య తండాలో గ్రామసభ





సంస్థాన్ నారాయణపురం,జనవరి07,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వాచ్యతాండ గ్రామపంచాయతీ లో గ్రామసభ సర్పంచ్ శోభా సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు.గ్రామసభ లో గ్రామసమస్యల గురించి చర్చించారు. తాగునీటి,రోడ్లు,పారిశుద్ధ్య,డ్రైనేజీ,వ్యవస్థ మొదలైన వాటిపై చర్చించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి నరేందర్,సర్పంచ్ శోభ సుధాకర్,ఉపసర్పంచ్ రాజు నాయక్,వార్డు సభ్యులు గొట్య,విజేందర్,సంధ్య,అనిత,మారు,గ్రామస్థులు,యువకులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఎంపీడీవో యుగేందర్ రెడ్డితో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పలివెల ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు వార్డ్ సభ్యులు

మునుగోడు జజనవరి 06 (నిజం న్యూస్): మునుగోడు మండలం పలివెల గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలి నూతన పాలకవర్గ సభ్యులు ఎంపీడీవో ఆఫీస్ లో బుధవారంఎంపీడీవో యుగంధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలివెల ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు, వార్డు సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి గత సర్పంచి గజ్జల బాలరాజు గౌడు నిధులు ద్రునియోగానికి పాల్పడి ప్రస్తుతం ఉన్న కార్యదర్శిఇంటి పన్నుల పేరుతో డబ్బులు వసూలు చేసిన వీరిపై పూర్తి విచారణ చేసి డబ్బులు రికవరీ చేయాలని అదేవిధంగా అగ్రికల్చర్ ల్యాండ్ నాన్ అగ్రికల్చర్ చేయకుండా గ్రామపంచాయతీలో రికార్డులు ఎక్కించారు ఆ విధంగా చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు మాజీ సర్పంచి గజ్జల బాలరాజు గౌడ్ నిధులు దుర్యోగానికి పాల్పడి అప్పటి సర్పంచి



గజ్జల బాలరాజ్ గౌడ్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పూర్తి విచారణ చేయకపోతే అన్ని ప్రభుత్వ కార్యాలయం ఎదుట మౌన దీక్షలు చేపడతామని అన్నారు దీనిపై అన్ని పార్టీలకు అతీతంగా స్పందిస్తున్నారని తెలిపారు ఎంపీడీవో సానుకూలంగా స్పందించి జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు రాగానే వెంటనే విచారణ చేపడతామని తెలిపారు ఎంపీడీవో యుగంధర్ రెడ్డి ని కలిసిన వార్డు సభ్యులు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, ఆనగంటి కృష్ణ, బత్తుల ప్రవీణ్, గోసుకొండ మల్లేష్, నాయకులు కొండూరి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు...

## గ్రామ అభివృద్ధిలో ప్రజలు సహకరించాలి





రాజపేట,జనవరి7(నిజంచెపుతాం) గ్రామ అభివృద్ధిలో గ్రామస్తులు సహకరించాలని మండలంలోని బసంతాపురం గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి కోరారు. బుధవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రత్నమాల సత్తిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్దే ధ్యేయంగా ప్రణాళికలు రూపొందించనున్నట్లు వివరించారు. అనంతరం వివిధ అంశాలపై పంచాయతీ పాలకవర్గం పలు తీర్మానాలు చేసింది. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ గుండ్లపల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెండు భాస్కర్ రెడ్డి మరియు వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడికి ఆటవస్తువులు బహుకరణ

అడ్డగూడూరు: జనవరి 7(నిజం చెపుతాం)అడ్డగూడూరు:మండలంలోని లక్ష్మదేవికాల్వ ప్రాథమిక పాఠశాలకు 6 వ వార్డు సభ్యురాలు కేసారపు సునిత ఆంజనేయులు అల్లుడు కూతురు కోనేటి ప్రదీప్ మనూష లక్షరూపాయల వ్యయంతో పిల్లలకు చలన ఆట వస్తువులు జారుడుబల్ల ,తులాభారం ,రింగురాట్నం ,ఊయల ,పాఠశాలలో ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి దాత మనూష ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి లతో కలసి బుధవారం ఆట వస్తువులను ప్రారంబించారు.పాఠశాలలో సర్పంచ్ రమాదేవి దాత మనూష ఉపసర్పంచ్ కంబాల వీరయ్య లను సన్మానించారు.గ్రామ ప్రజలు దాతను అబినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య ,వార్డు సభ్యులు,పొన్నాల లక్ష్మ ,పర్రెపాటి ముత్తిలింగం ,కంచుగట్ల అనిత ,కేసారపు సునిత ,చిగుళ్ల గంగరాజు, గ్రామ పెద్దలు,ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయురాలు నివేధిత ,భవాని, అంగన్వాడీ టీచర్ మమత ,పంచాయతీ కార్యదర్శి గిరిబాబు, గ్రామ పురోహితులు వల్లంభట్ల మధుసూదన్ రావు ,మాజీ ఎంపిటిసి బామ్మగాని అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.నా



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జాతీయ రోడ్డు భద్రత వార్షికోత్సవం సందర్భంగా ఆటో డ్రైవర్లకు అవగాహన




నిజం న్యూస్ జనవరి07(వైరా నియోజకవర్గ ప్రతినిధి)జాతీయ రోడ్డు భద్రత వార్షికోత్సవంలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ శ్రీ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఏన్కూర్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంధ్య పాల్గొని. మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో వాహనదారుల బాధ్యత కీలకమని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. యూనిఫామ్ ధరించడం వల్ల క్రమశిక్షణతో పాటు ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.అలాగే అనుమతికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, అధిక లోడుతో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా డ్రైవర్లు తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల ప్రాణాలను కూడా కాపాడగలరని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండలరావు, పోలీస్ సిబ్బంది రవి, శంకర్, రాధాకృష్ణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కొత్త గురువయ్య ఏకగ్రీవంగా ఎన్నిక



కోదాడ, జనవరి 07( నిజం చెపుతాం )కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్యను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా బుధవారం మండల గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొత్త గురవయ్య మాట్లాడుతూ తనను సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచులందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులందరూ గ్రామాలభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు మంత్రి, ఎమ్మెల్యే , సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకోవచ్చు గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. మండలంలో ఉన్న సర్పంచులంతా ఐక్యమత్యంతో పనిచేసి మండలాన్ని నెంబర్ వన్ మండలం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోతురాజు సత్యనారాయణ, పాలకి సురేష్, అలసగాని భవాని, బి బాబ్జి, పోలంపల్లి కుటుంబరావు, కాసాని సంధ్య, బాజీ, రావుల భవాని బి ఝాన్సీ, బల్గూరి స్నేహ గువ్వల శిరీష మందుల నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బాలాజీనగర్ కాలనీకి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ యెర్నేని మంత్రుల కు విజ్ఞప్తి

**- హుజూర్ నగర్ లో మంత్రులకు స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ యెర్నేని-**





కోదాడ, జనవరి 07( నిజం చెపుతాం)హుజూర్‌నగర్‌లో బుధవారం రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల కాలనీతో పాటు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన పనుల పురోగతి, ప్రజలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా కోదాడ మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలోని బాలాజీనగర్ లో డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలనీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. కోదాడ లో డబుల్ బెడ్ రూం ఇళ్లు పూర్తి చేయాలని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ




గరిడేపల్లి జనవరి 7 (నిజం చెపుతాం)రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ను సోమవారం రోజు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షమ పథకాలను గడపగడపకు తీస్తుళ్తూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడికాటి నరసయ్య, మాజీ ఎంపీటీసీ బాల్దురి సందీప్, మాజీ సర్పంచ్ కడప దేవధానం, గుండు అశోక్, పేరా బోయిన వెంకటేశ్వర్లు, లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అడవి అందాలు తిలకించి...ప్రకృతిని ఆస్వాదించి...

**-ఆలీ సాగర్ నేచర్ క్యాంప్ లో శిశుమందిర్ విద్యార్థులు**







ఇచ్చోడ జనవరి 07,(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని భావి తరాలకు చిరు ప్రాయంలోనే పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించేందుకు బుధవారం పాఠశాల విద్యార్థులకు నిజామాబాద్ జిల్లా లోని పర్యాటక కేంద్రమైన ఆలీ సాగర్ లో ఏర్పాటు చేసినటువంటి నేచర్ క్యాంప్ లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇచ్చోడ, ముధోల్,నిర్మల్, నేరడిగొండ విద్యార్థులు గత 3 రోజులనుండి పాల్గొంటున్నారు.వీరికి రకరకాల అటవీ మొక్కలు,అటవీ ప్రాతంలోని పక్షుల రాగాలు,సాగర్ ఆయకట్టు కింద సాగులో ఉన్న పొలాలు,నీటిలో పడవ ప్రయాణం,వన్యప్రాణులను,అటవీ అందాలను ప్రత్యక్షంగా వీక్షంచారు.వీరికి ప్రకృతిపై అవగాహన కోసం డ్రాయింగ్,క్విజ్,స్కిట్ లను నిర్వహించారు.ఈ క్యాంప్ లో తమ విద్యార్థులు పాల్గొన్నందుకు ఇచ్చోడ ప్రదానాచార్యులు సంతోష్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.తమ విద్యార్థులు నేచర్ క్యాంప్ ద్వారా పర్యావరణ పై అవగాహన పెంచుకొని ప్రకృతిని కాపాడుతూ భావి తరాలకు అందించటానికి సంకల్పించడం,ఇంత చక్కటి అవగాహన కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ నేచర్ క్యాంప్ లో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ అధికారి బొక్కే విద్యాసాగర్,ప్రోగ్రామ్ ఆర్గనైజర్ లావణ్య,ఆచార్యులు పుష్పలత,సారథి రాజు,శంకర్ మరియు 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# హస్నాపూర్ నూతన గ్రామ సర్పంచ్‌ను సన్మానించిన, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గుడిహత్నూర్, తాంసి, జనవరి 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)తాంసి మండలంలోని హస్నాపూర్, గ్రామ సర్పంచ్ గా, నూతనంగా ఎన్నికైన ఎల్మా లింగారెడ్డి ని, మరియు ఉప సర్పంచ్ నర్సింగ్ తో, పాటు కార్యవర్గాన్ని, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమం లో గ్రామస్తులతో పాటు, బి అర్ ఎస్ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గుడిహత్నూర్, సోనాల జనవరి, 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)సోనాల మండలంలోని సంపత్ నాయక్ తాండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రాథోడ్ విలాస్, నిన్న స్వర్గస్తులవగా ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మర్కగూడ సర్పంచ్‌ను సన్మానించిన, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గుడిహత్నూర్, బీంపూర్ జనవరి 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)భీంపూర్ మండలంలోని మర్కగూడ గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన కూడ్మేత లత దత్తు ని, మరియు ఉప సర్పంచ్ పెందూర్ ధర్ము, తో పాటు కార్యవర్గాన్ని, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, సన్మానించి అభినందించారు, ఇట్టి కార్యక్రమం లో బి అర్ ఎస్ కార్యకర్తలతో పాటు, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు

# కామన్ పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షమ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక!!






**- అధ్యక్షులుగా జాడి కిరణ్**

**- ఉపాధ్యక్షులుగా వంగల శేఖర్ ఏకగ్రీవ ఎన్నిక**

జన్నారం,జనవరి 07,(నిజం చెపుతాం న్యూస్)కామన్ పల్లి గల్ఫ్ కార్మికుల సంక్షమ సమితి నూతన కార్యవర్గ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వ్యవస్థాపకులు జునుగురు నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.అధ్యక్షులుగా జాడి కిరణ్,ఉపాధ్యక్షులుగా వంగల శేఖర్,ప్రధాన కార్యదర్శిగా చాట్ల తిరుపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోడిజుట్టు నరేష్,కార్యదర్శిగా జునుగురు వెంకటేష్,అకౌంటెంట్ గా తాళ్లపెల్లి రమేష్,క్యాషియర్ గా సాట్ల సత్యం,మీడియా ప్రతినిధిగా కత్తెరపాక రాజేష్,సలహాదారులుగా బోర్లకుంట వెంకటేష్,పంచెర్పుల మల్లేష్,దుర్గం శ్రీను,ఇండ్ల సాయి కుమార్,ప్రచార కార్యదర్శులుగా జునుగురు రామన్న,కొలిమికుంట రమణాచారి,కేతవేని చిలుకలయ్య,జాడి భాస్కర్,లావుడ్య అరవింద్ ను నియమించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు జాడి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీని మర్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వెంటనే రూ.500 కోట్లతో గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేసి వారికి అండగా ఉండాలన్నారు.గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి,సమాజ సేవలో ముందుండి పని చేస్తానన్నారు.గల్ఫ్ కార్మికులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా మా కమిటీ అండగా ఉండి మావంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- పాఠశాలలో వసతుల కల్పనకు కృషి చేస్తా**

**- పాఠశాలలో చదివే అందరూ నా బిడ్డలే - ఏ సమస్య ఉన్న అండగా ఉంటా**





నేరడిగొండ జనవరి 07 నిజం న్యూస్, ప్రతినిధి :నేరడిగొండ మండలంలోని కుంటాల గ్రామంలో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంజూరు అయిన రూ. 10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థిని మాట్లాడుతూ,మా పాఠశాలకు అడిగిన వెంటనే సౌకర్యాలు ఎమ్మెల్యే కల్పించారని, ప్రోగ్రాంలకు స్టేజ్ లేదని కోరితే తక్షణమే స్టేజి నిర్మించారని, కోతుల బెడద ఎక్కువ ఉందని కోరితే తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ప్రతీ పాఠశాలలో చదివే బిడ్డలు నా బిడ్డలే అని, పాఠశాలలో ఉన్న సమస్యలు అన్నీ తీర్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగ కలిసిన నూతన ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రతినిధులు



గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి) నూతనంగా ఎన్నికైన తెలంగాణ స్టేట్ ఆదిలాబాద్ జిల్లా ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు, క్యాతం శివప్రసాద్ రెడ్డి మరియు. కోశాధికారి జాబు రాజు లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్శి షా ని, మర్యాద పూర్వకంగా కలిశారు. వీరికి శుభాకాంక్షలు తెలిపిన, కలెక్టర్ మాట్లాడుతూ మీరు మంచిగ పని చేయండి మా తరపున పూర్తి సహాయ సహకారలు ఉంటాయని అన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ తో ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రతినిధులు మాట్లాడుతు మా శక్తి వంచన లేకుండ (సి ఓ సి) అభివృద్ధి కొరకు మా వంతు పని చేస్తామని ఇందుకు మీ పూర్తి సహాయ సహకారలు మాకు కావాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది.

# జిల్లా కేంద్రంలో రెడ్డి విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యం

**- పిజి హెచ్ ఎం సింగడి రమేష్ రెడ్డి**

నేరడిగొండ /బోథ్ జనవరి 07(నిజం న్యూస్, ప్రతినిధి ):బోథ్ మండల కేంద్రం కౌఠ. బి .గ్రామ వాస్తవ్యులు సింగడి రమేష్ రెడ్డి పి జి హెచ్ ఎం సాలె వాడ (కే) జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో పనిచేస్తున్నారు.మహిళా రెడ్డి సంక్షమ సంఘం అధ్యక్షురాలు ఐన సింగడి వెంకటమ్మ భర్త రెడ్డి హాస్టల్ కమిటీ మరియు రెడ్డి సంక్షమ సంఘ సభ్యులు తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి రెడ్డి బంధువుల కొరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రెడ్డి హాస్టల్ నెలకొల్పి రెడ్డి విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తున్నందున తనవంతుగా కూడా సహాయం చేయాలని భావించి 27/12/2025. శనివారం రోజు రెడ్డి సంక్షమ సంఘ సభ్యుల ముందర స్వయంగా 50,000/బి రూపాయలు ప్రకటిశీచి,, ఈ రోజు 50.వేల.రూపాయలను నల్ల నారాయణ రెడ్డి కి అందజేసి సభ్యత్వం తీసుకోవడం జరిగింది.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రెడ్డి



సంక్షమ సంఘం కోశాది కారీ ఎల్టీ కిష్టా రెడ్డి, రెడ్డి హాస్టల్ నిర్వహణ కమిటి ప్రధాన కార్యదర్శి అల్లూరి భూపతి రెడ్డి , కోశాది కారి సర్శన్ విఠల్ రెడ్డి,మిగితా రెడ్డి బంధువులు పాల్గొన్నారు. సింగడి రమేష్ రెడ్డి కి ఆదిలాబాద్ రెడ్డి బంధువులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.


# అటవీ సంపదను కాపాడుకుందాం


**- వెదురు వస్తువుల ఉత్పత్తులతో ఆర్థికంగా ఎదగాలి - ఎఫ్ఆర్ఓ**


**- తాడోబా స్ఫూర్తితోనే వెదురు వస్తువుల తయారీ,గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి**

జన్నారం,జనవరి 07,(నిజం చెపుతాం న్యూస్)అటవీ సంపదను కాపాడుకుంటూ గిరిజనులు ప్రత్యామ్నాయ ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎఫ్ఆర్ఓ పిలుపునిచ్చారు. బుధవారం తాళ్లపెట్,ఇంధన్ పల్లి ఎఫ్ఆర్ఓ లు సిబ్బందితో కలిసి ఇంధన్ పల్లి పరిధిలోని నాయకపుగూడెంలో వెదురు వస్తువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెదురుని విచక్షణ రహితంగా అడవి నుండి తీసుకొని వచ్చి వెదురుతో తడకలు తయారుచేసే వారు,దీని వల్ల ఆటవీకి,వన్యప్రాణులకు చాలా నష్టం జరుగుతుందని కనుక వీరికి ప్రత్యామ్నాయా ఉపాధి క్రింద వెదురుతో అలంకరణ వస్తువులు,సోఫాలు తయారుచేయడం కోసం అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో హైటికోస్ ప్రతినిధి వెంకట్,ఈడిఐఐ ప్రాజెక్టు అధికారి దేవేంధర్ సారథ్యం,సమన్వయంతో అటవీలోని వెదురు పైన ఒత్తిడిని తగ్గించి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపడానికి ఇంధన్ పల్లి లోని నాయకపుగూడ గ్రామస్తులను మహారాష్ట్రలోని తాడోబా టైగర్ రిజర్వ్ ప్రాంతానికి తీస్కుల్లి అక్కడ వారి జీవన విధానం చూపించడం జరిగింది.దానికి నాయకపుగూడ గ్రామస్థులు వెదురు తడకలకు బదులు ఇలాంటి అలంకరణ వస్తువులు తయారు చేస్తున్నారు.అదేవిధంగా వీరికి అటవీశాఖ అన్నివిధాల సహాయ









సహకారాలు అందిస్తోంది.ప్రస్తుతం వేరు బయటి నుండి వెదురు టెండర్ ద్వారా వెదురు కొనుగోలు చేసి,వేరు వస్తువులు తయారు చేస్తున్నారు.త్వరలో వేరు అగర్ బత్తి పిల్లలు,ఆకుతో చేసిన ప్లేట్లు తయారుచేయడానికి అన్ని విధాలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ లు,ఎఫ్బిఓ లు,అటవీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

గుడిహత్నూర్, ఆదిలాబాద్ జనవరి 7 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)ఆదిలాబాద్ లోని స్వామి వివేకానంద మైదాన్ (డైట్ గ్రౌండ్) 24-1-2026 రోజు సాయంత్రం 5 గంటలకు, సనాతన ధర్మ హిందూ వేదిక, ఆధ్వర్యంలో జరిగే, విరాట్ హిందూ సమ్మేళనం, మరియు మహా హారతి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సనాతన హిందూ వేదిక సభ్యులు తెలిపారు, ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత అని, ఆదిలాబాద్ పట్టణ ప్రజలే కాకుండా చుట్టూ పక్కల మండలాల, గ్రామలైనటువంటి, తాంసి, తలమడుగు, బీంపూర్, జైనథ్ మరియు బేలా ప్రజలు అత్యధికంగ పాల్గొని, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వారు కోరారు.




# సిరిచేల్మ గ్రామన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం





**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్**

ఇచ్చోడ జనవరి 07,(నిజం చెపుతాం) మండలంలోని సిరిచెల్మ గ్రామంలో బుధవారం పర్యటనలో భాగంగా గ్రామ పంచాయతీలో 52 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక సర్పంచ్ తో కలిసి పనులు ప్రారంభించారు. ముఖ్యంగా స్కుల్ ప్రహరి గోడ నిర్మాణానికి 10 లక్షలు మరియు సీరిచేల్మ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి 22లక్షలు మరియు జజ రోడ్లు 20 లక్షలు సీరిచేల్మ సర్పంచ్, ఉప సర్పంచ్ లతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసి ప్రారంభించారు.ఆడే గజేందర్ మాట్లాడుతూ సిరిచేల్మ గ్రామన్ని ఆదర్శంగాఈ తీర్చిదిద్దుకుందాం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోమురం సత్యవతి కోటేశ్వర్,ఇచ్చోడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్ళెం నారాయణ రెడ్డి, ఇచ్చోడ మండల మార్కెట్ ఉప అధ్యక్షులు షేశేరావు చౌహన్ సీరిచేల్మ సర్పంచ్ కాల రవిందర్,ఉప సర్పంచ్ అబ్దుల్ అజీమ్ సీరికోండ సర్పంచ్ దత్తు, ఉప సర్పంచ్ తోకల,మన్కపుర్ సర్పంచ్ భింరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యండి సద్దాం,మురళి గౌడ్,బత్తుల లక్ష్మణ్, ఇక్బాల్, సిద్దిక్,హాసన్ తదితరులు ఉన్నారు.

# సామాన్యుడిలా విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన బోథ్ ఎమ్మెల్యే

నేరడిగొండ జనవరి 07 నిజం న్యూస్, ప్రతినిధి :ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుంటాల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాఠశాల విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు స్వయంగా వడ్డించి, వారితో ముచ్చటిస్తూ భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు తెలియజేయాలని మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



# అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం

జనవరి 7(నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)అఖిల భారతీయ అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మల్ అయ్యప్ప సేవా సమితి సహకారంతో శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వస్తువులు సేకరించడం జరిగింది, అలాగే అన్నదానం కొరకు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో "ప్లేట్సు ఇవ్వడం జరిగినది.ఇట్టి సహకారానికి తోడ్పాటు పడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి చనిగారాపు. చిన్నయ్య స్వామి, నవయుగ మూర్తి స్వామి, వేణు స్వామి మరియు అయ్యప్ప సేవ సమితి సభ్యులు బద్రి శ్రీనివాస్, సాధం. ఆనంద్, కనపర్తి విగ్నేష్, జాప ప్రకాష్, పోల. శీను, అడప. నవీన్ స్వప్న



మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ స్వప్న శశికాంత్ దేవి భాయ్ హాస్పిటల్ డాక్టర్స్ మరియు సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

# ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌కు ఘన సన్మానం

**- ప్యూర్ డైరీ చైర్మన్ ఎండి అన్సార్**

అదిలాబాద్ జనవరి 07,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా కేంద్రం లో ప్యూర్ డైరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి అన్సార్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ని కలిసి శాలువాతో సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ప్రోడక్ట్ గురించి అదిలాబాద్ జిల్లా అఖిల్ మహాజన్ కుప్యూర్ డైరీ చైర్మన్ అన్సార్ మాట్లాడుతూ తన పుట్టినరోజు ఏడో తారీకు బుధవారం అన్సారీ ఫౌండేషన్ ప్రారంభోత్సవానికిముఖ్యఅతిథిగా రావాలని ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు.దీనికి ఎస్పి అఖిల్ మహాజన్ తను చేసే సేవలు పేద ప్రజలకు ఎంతో మేలు జరగాలని



పేర్కొన్నారు.తను చేసే ఈ గొప్ప కార్యక్రమానికి వస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ప్యూర్ డైరీ సేల్స్ మేనేజర్ రాకేష్, సిబ్బంది సుశీల్ శ్రీకాంత్ , తదితరులున్నారు.

# విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకం

**- జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న.**

జనవరి7 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపథన నిల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న గారు ఆకాంక్షంచారు. ఈరోజు సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు, పేద పిల్లలు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను కూడా బలోపేతం చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సంఘాల పై ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమ విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రతి మండలానికో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పడానికి సిద్ధమవుతోందని, బాలికల విద్యను పెంపొందించడానికి కేజీబీవీలు మరియు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని, కావున, ఉపాధ్యాయులు



కూడా అందులో భాగస్వామ్యమై, ప్రభుత్వ విద్యను ఉన్నత స్థానంలో నిలిపే విధంగా తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న, రవి కిరణ్, తాళ్ల చిన్నయ్య, ఉమేష్ రావు, నర్సయ్య, దత్తు, సత్తయ్య, వినోద్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

# పిప్రి గ్రామ పంచాయతీ సర్పంచ్ క్రిష్ణ కాంత్ ను కలిసిన





**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర**

ఇచ్చోడ జనవరి 07,(నిజం చెపుతాం) ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామ పంచాయతీని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బుధవారం సందర్శించారు. బజార్ హత్నూర్ మండల పర్యటనలో భాగంగా పిప్రి గ్రామ సర్పంచ్ యెల్ల క్రిష్ణ కాంత్ ఆహ్వానం మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, కొనసాగుతున్న ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులతో ఆడే గజేందర్ తో చర్చించారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పిప్రి గ్రామ సర్పంచ్ యెల్ల క్రిష్ణ కాంత్ ఆడే గజేందర్ ని శాలువాతో సన్మానించి, ఘనంగాస్వాగతించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్,నందు కుమార్,మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్,పాక్స్ మాజీ డైరెక్టర్ గవ్వల రాజుయాదవ్,బొమ్మెతనర్సయ్య,సురేష్,గణేష్ జాదవ్, సూర్యవంశీపండురంగ్,రాములు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం,రాం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

బజార్ హత్నూర్ జనవరి 07,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా మండలంలోని 22 లక్షలతో కండ్లీ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ జాదవ్ అనిత రాంకిషన్ తో కలిసి భూమిపూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు కలగడం ద్వారా పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువగా మారుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



బజార్ హత్నూర్ మండల అధ్యక్షుడు జెల్కే పాండురంగ్,నందు కుమార్,మాజీ పాక్స్ చైర్మన్ మందుల రమేష్,పాక్స్ మాజీ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్,బొమ్మెత నర్సయ్య,సురేష్,గణేష్ జాదవ్, సూర్యవంశీ పండురంగ్,రాములు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం,రాం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ ఓటరు జాబితాపై అభ్యంతరాల ఫిర్యాదులను పరిష్కరించాలి





జనవరి 7 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని.మున్సిపాలిటీ ఓటర్ జాబితాల పై వచ్చిన అభ్యంతరాలను ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈనెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని వివరించారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని అన్నారు. జిల్లాల వారీగా ఓటరు జాబితాల పై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించారు. అభ్యంతరాల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలన్నారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15 న విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1న విడుదల చేశామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాల ఫిర్యాదులను చర్చించారు. ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలన దిశగా ముందడుగు ఊలపల్లిలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం

### - డాక్టర్ దుర్గాదేవి ఆధ్వర్యంలో ఉచిత ఎక్స్‌రే క్యాంపు




బిక్కవోలు జనవరి 7(నిజం చెపుతాం దినపత్రిక )క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బిక్కవోలు ప్రాథమిక వైద్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దుర్గాదేవి ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎక్స్‌రే క్యాంపులో ఆమె పాల్గొని క్షయ అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ, క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చుని, వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని స్పష్టం చేశారు. క్షయ అనుమానితులు తప్పనిసరిగా కఫం పరీక్షలు, ఛాతి ఎక్స్‌రేలు, రక్త పరీక్షలు సహా ఇతర నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని, క్షయ వ్యాధిగ్రస్తులకు పూర్తి కాలపు ఉచిత చికిత్సతో పాటు నెలకు రూ.1000 చొప్పున ఆర్థిక సహాయం, అదనపు పోషకాహార కిట్లు అందిస్తోందని ఆమె వివరించారు.ప్రత్యేకంగా మండలంలోని రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు, కుటీర మరియు లఘు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు తప్పనిసరిగా ఛాతి ఎక్స్‌రే, కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శీతాకాలంలో దీర్ఘకాలిక దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆమె హితవు పలికారు.ఈ శిబిరంలో మొత్తం 101 మందికి ఛాతి ఎక్స్‌రేలు, 28 మందికి రక్త పరీక్షలు (బ్లడ్ టెస్టులు) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సోమరాజు, టిబి సూపర్వైజర్ బి. మహేష్‌బాబు, జి. శ్రీనివాస్, జీ. శీను, వి. శ్రీనివాస్, యు. శిరీష, డి. జ్యోతిక, సిహెచ్‌డీ దేవి, కే. మహాలక్ష్మ, ఆర్. అచ్చియమ్మ, ఎం. పార్వతి, కే. వెంకటలక్ష్మ, కే. మంగలక్ష్మ, కే. దుర్గ, కే. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి







### - ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్

### - జనవరి 7 (నిర్మల్ జిల్లా

ప్రతినిధి నిజం చెపుతాం)కుబీర్ మండలంలోని విద్యార్థులు విద్యను సమర్థంగా అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ అన్నారు.కుబీర్ మండల పరిధిలోని పార్డి (బి), కుబీర్, పల్సి, మలేగామ్, నిగ్వ గ్రామాల్లోని జెడ్పీఎస్ఎస్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ-విద్యార్థులకు మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి స్టడీ మెటీరియల్ (ఆల్ ఇన్ వన్) ను అందజేశారు.ఈ సందర్భంగా మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు మంచి విద్యాబుద్ధులు అలవర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. నేటి తరం పిల్లలు సెల్‌ఫోన్ వినియోగం, టీవీ వీక్షణకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని, వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుభాష్ జాదవ్, పార్డి (బి) గ్రామ సర్పంచ్ మడి ప్రవీణ్, మనోజ్ పాపిన్వార్, సంజు పాటిల్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడలనుకున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్

### - వారి వద్ద 9 ఏంఏం పిస్టల్, 05 రౌండ్స్ స్వాధీనం:

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఐ పి ఎస్:



రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 7,(నిజం చెపుతాం)ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, పయ్యలపు గోవర్ధన్ ,జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్, అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేయడం,డబ్బు వసూలు చేయడం, భూ వివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నరన్న నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వీరిని అపి తనిఖీ చేయగా వీరి వద్ద ఒక్కటి 9 ఏం ఏం పిస్తోల్ 05 రౌండ్స్ ఉండగా, వాటిని స్వాధీన పర్చుకొని నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎస్పి తో పాటు తంగళ్లపల్లి ఎస్సై ఉపేంద్రచారి, కానిస్టేబుల్, సిబ్బంది వున్నారు. నిందితుల యొక్క వివరాలు.1). తోకల శ్రీకాంత్ తండ్రి మల్లేశం, 34 సంవత్సరాలు, కులం: గొల్ల, రామన్నపల్లి గ్రామం తంగళ్లపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).2). దాసరి తిరుపతి తండ్రి రాజయ్య, 43 సంవత్సరాలు, కులం:- తేనుగు, ఓ సి సి: ఆటో డ్రైవర్, సారంపల్లి గ్రామం తంగళ్లపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా.3). వంజరి సురేందర్ విశ్వనాథ్ బాదం సూర్య ప్రకాష్ రెడ్డి తండ్రి రాజమల్లు, వయస్సు:-57 సంవత్సరాలు, కులం: వంజరి, గ్రామం కుమ్మరిపల్లె వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).4). పయ్యావుల గోవర్ధన్ తండ్రి ఎల్లయ్య, వయస్సు: - 31 సంవత్సరాలు, పెద్దలింగాపూర్ ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా. (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).

# బడికి ఆటవస్తువులు బహుకరణ



అడ్డగూడూరు: జనవరి 7(నిజం చెపుతాం)అడ్డగూడూరు:మండలంలోని లక్ష్మదేవికాల్వ ప్రాథమిక పాఠశాలకు 6 వ వార్డు సభ్యురాలు కేసారపు సునిత ఆంజనేయులు అల్లుడు కూతురు కోనేటి ప్రదీప్ మనూష లక్షరూపాయల వ్యయంతో పిల్లలకు చలన ఆట వస్తువులు జారుడుబల్ల ,తులాభారం ,రింగురాట్నం ,ఊయల ,పాఠశాలలో ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి దాత మనూష ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి లతో కలసి బుధవారం ఆట వస్తువులను ప్రారంబించారు.పాఠశాలలో సర్పంచ్ రమాదేవి దాత మనూష ఉపసర్పంచ్ కంబాల వీరయ్య లను సన్మానించారు.గ్రామ ప్రజలు దాతను అబినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వల్లంభట్ల రమాదేవి, ఉపసర్పంచ్ కంబాల వీరయ్య ,వార్డు సభ్యులు,పొన్నాల లక్ష్మ ,పర్రెపాటి ముత్తిలింగం ,కంచుగట్ల అనిత ,కేసారపు సునిత ,చిగుళ్ల గంగరాజు, గ్రామ పెద్దలు,ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయురాలు నివేధిత ,భవాని, అంగన్వాడీ టీచర్ మమత ,పంచాయతీ కార్యదర్శి గిరిబాబు, గ్రామ పురోహితులు వల్లంభట్ల మధుసూదన్ రావు ,మాజీ ఎంపిటిసి బొమ్మగాని అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీపేదవాడికి ఒక్కపూటైనా ఆహారా నందించడానికి మీ వంతు సహకారం అందించండి





### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్


నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 7 బుధవారం దాతల సహకారంతో 1721 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమంఅన్నపూర్ణే! సదాపూర్ణే! శంకర ప్రాణ వల్లభే! జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షం దేహీ చ పార్వతిమై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1721 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లక్ష్మగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు మరియు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కీ.శే.శ్రీమతి. అంబటి సత్తవ్వ జ్ఞాపకార్థం వీరి కూతురు అల్లుడు గారైన దూలం రఘు సుమలత దంపతులు, పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో వెంకటరావుపల్లి వాస్తవ్యులు నక్క శ్రీకాంత్ సంతోష దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# రౌతులపూడి గ్రామ శివారులో జూదం పై దాడి చేసిన రౌతులపూడి పోలీసులు



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందుమాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాలు మేరకు రౌతులపూడి మండలం లో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు పర్యవేక్షణలో జూదంపై ప్రత్యేక దాడిని బుధవారం నిర్వహించారు. మండలంలోని రౌతులపూడి గ్రామ శివారున కొండ ప్రాంతంలో జరిగిన జూద దాడిలో ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు తెలిపారు. వారి వద్ద నుండి 52 పేక ముక్కలతో పాటు 5250/- రూపాయల నగదు స్వాధీన పరచుకున్నట్టు ఎస్సై తెలిపారు. జూదంలో పాల్గొన్న వారిపైన, నిర్వహించు వారిపైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లుగా ప్రత్తిపాడు సిఐ బి.సూర్య అప్పారావు, రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే:




ఇల్లంతకుంట జనవరి 7(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఐ పి ఎస్ ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి, స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై తెలుసుకున్నారు.సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ లు, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తిసుకోవాలని, గతంతో పోలిస్తే నేరాల రేటు తగ్గు ముఖం పట్టిందని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పని తీరు భేషుగ్గా ఉందని అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిసర ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి పోలీస్ అధికారులు, సిబ్బంది తరచూ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొన సాగించాలని, మాదక ద్రవ్యాల నిర్మూలన వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని, యువతలో చట్టం పట్ల పెంపొందించేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# మండల కేంద్రంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం

### - మాజీ జెడ్పిటిసి నాగం కుమార్



చందుర్తి జనవరి 7(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రం సనుగుల గ్రామం గోవిందరాజుల ఆలయ సమీపంలో మండలంలో ప్రతి గ్రామం నుండి నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ శాలువాతో సత్కరించారు. నాగం కుమార్ మాట్లాడుతూ.... పార్టీలకతీతంగా గెలిచిన ప్రతి ఒక్కరు కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, కాంగ్రెస్ పార్టీ నుండి ఎలక్షన్లో పాల్గొని ఓడిన వారు బాధపడకుండా మున్ముందు వచ్చే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకు వెళ్లే విధంగా పనిచేయాలని కోరారు. నూతనంగా ఎన్నిక కాబడిన గ్రామాల సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, చందుర్తి మండల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

# చందుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా బాసెట్టి భాస్కర్



చందుర్తి జనవరి 7(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో బుధవారం రోజున మూడపెల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు చందుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికను జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికలలో భాశెట్టి భాస్కర్ తండ్రి లక్ష్మకాంతం చందుర్తి ని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన బాసెట్టి భాస్కర్ ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బుస్సా దశరథం సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అల్లాడి రమేష్, చేపూరి రవీందర్, కొత్త శ్రీకాంత్, రాచకొండ సత్యనారాయణ, కటకం నాగరాజు, అయిత వెంకటేశ్వర్లు, భాశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# లోక బాపురెడ్డిని పరామర్శించిన చల్మెడ





నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 7 బుధవారం రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి తల్లి లోక నరసవ్వ గారు అనారోగ్యంతో తెల్లవారు జామున మృతి చెందడంతో వారిని, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మనరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ముందుగా లోక నరసవ్వ గారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి, భూమ రెడ్డి, రాఘవ రెడ్డి, మామిడిపల్లి రవి, సర్పంచులు మహేందర్ రెడ్డి, నాగం భూమయ్య, గంగరాజం, మండల నాయకులు రేవతి, కిరణ్ రావు,పోతు శేఖర్, విద్యాసాగర్ రావు, ప్రతాప్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శంకర్, రఫీ, వెంకటేశ్వర రావు, రాజేశ్వర్ రెడ్డి నర్సయ్య, సత్యం, సాగర్రావు,మహేందర్, గోదావరి, కిరణ్, ముజీబ్, నర్సయ్య, సత్యం, తదితరులు ఉన్నారు.

# కృష్ణవేణి స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు







నిజం న్యూస్ ఆర్ సి వేములవాడ జనవరి 7 బుధవారంసంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మెయిన్ బ్రాంచ్‌లో ముందస్తు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి పండుగ విశిష్టతను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ లిశ్రీ సన్నిధి వెంకట కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షంచారు.వేడుకల్లో భాగంగా చిన్నారులు పండుగ సంప్రదాయాలను ప్రదర్శించగా, పెద్ద తరగతి విద్యార్థులు రంగోలి పోటీల్లో పాల్గొన్నారు. అలాగే బాలురు కైట్ ఫెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు డైరెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.


# చిల్డ్రన్ హోం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి



**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌లి**
**- వృద్ధుల ఆశ్రమం సందర్శన, పండ్ల పంపిణీ:**

తంగళ్ళపల్లి, జనవవరి 7, (నిజం చెపుతాం)చిల్డ్రన్ హోం భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఆద్వర్యంలో నిర్మిస్తున్న చిల్డ్రన్ హోం నిర్మాణ పనులను ఇంచార్జి కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ ప్లాన్, పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.త్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలకు తీసుకువెళ్ళండితంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్దుల ఆశ్రమంలోని వృద్దులను వేములవాడలో నిర్వహించనున్న త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలకు తీసుకువెళ్లాలని జిల్లా సంక్షమ అధికారి లక్ష్మరాజంకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వృద్దుల ఆశ్రమాన్ని ఇంచార్జి కలెక్టర్ బుధవారం సందర్శించారు. ముందుగా ఆవరణ, వసతి గదులు, వంట గది, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రతి రోజూ టిఫిన్, భోజనం, ఆరోగ్య అంశాలపై వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎందరు వృద్దులు ఆశ్రయం పొందుతున్నారో ఆరా తీసారు. 37 మంది ఉన్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి జిల్లా సంక్షమ అధికారి తీసుకువెళ్లారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, వృద్దుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వైద్య శాఖ వద్ద ఉన్న పాలియేటీవ్ కేర్ వాహన సేవలు వృద్దుల కోసం వినియోగించాలని సూచించారు. వృద్దులను విహార యాత్రలకు తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.పరిశీలనలో భాగంగా జిల్లా సంక్షమ అధికారి లక్ష్మరాజం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు సాధికార కమిటీ



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజనీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 07 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా స్థాయి సాధికార కమిటీ వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కాగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి మహబూబ్ నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశం తో కలిసి హాజరయ్యారు. మిగిలిన కమిటి సభ్యులలో జిల్లా ఎస్పీ డి సునీత, వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజనీ తమ తమ కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ రోజు విచారణలో చిన్న నేరాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైదీలకు బెయిలు లభించినప్పటికి ఆర్థిక స్తోమత లేని కారణంగా హామీ పత్రం ఇవ్వలేని ఇద్దరు ఖైదీలపై జిల్లా స్థాయి కమిటిలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని కారణంగా హామీ పత్రం, డబ్బులు చెల్లించలేని విచారణ ఖైదీలకు బెయిల్ విషయంలో సహాయం చేయడమే సాధికార కమిటీ ఉద్దేశమని తెలిపారు. సాధికార కమిటి ద్వారా ఎవరికైతే హామీ పత్రం డబ్బులు మాఫీ చేసి జైలు నుండి విడుదలకు అనుమతించడం జరుగుతుందో.. అలాంటి వారిని విడుదలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కమిటీ సమావేశంలో ఇద్దరు ఖైదీలకు బెయిల్ కు కమిటీ సిఫారసు చేయడం జరిగిందన్నారు.




# ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కళాకారులు





**- ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కళాకారులు**

నిజం న్యూస్ ఆర్సి వేములవాడ తేదీ:7-1-2026 బుధవారం రోజున ఉదయం10 గం" ప్రారంభమైన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రథసారధి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు గారి అనుమతితో ఒకరోజు నిరాహార దీక్ష జమ్మికుంట మండలంలోని ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు జమ్మికుంట మండలం ఉద్యమ కళాకారుల విభాగం కన్వీనర్ బింగి అశోక్ డాన్సర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి గారి ఆదేశానుసారం మేరకు కరీంనగర్ జిల్లా ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించనయినదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎండి ఇస్మాయిల్ గాయకులు ఇజం సాంబయ్య డోలక్ దాసరపు చంద్రమోహన్ డప్పు ఎండి అజ్గర్ గాయకులు కావడి తిరుపతి తదితర కళాకారులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి






**-వి.రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 07 (నిజం చెపుతాం)రోడ్డు భద్రత నియమాలను పాటించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పెబ్బేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ భద్రత వారోత్సవాలలో మరియు నేషనల్ యూత్ డే వారోత్సవాలలో భాగంగా మోటార్ వెహికల్ యాక్ట్ మరియు డ్రగ్స్ నివారణ మరియు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ వాహనదారులు రహదారులపై సూచించిన రోడ్డు భద్రత గుర్తులను అనుకరించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చని తెలియజేశారు.ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ను ధరించి వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాము అని 18 సంవత్సరాలు దాటిన తరవాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా జువైనల్ జస్టిస్ బోర్డులో మోటార్ వెహికల్ యాక్ట్ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమాలలో జూనియర్ సివిల్ జడ్జ్ అశ్విని, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్, సైకియాట్రిస్ట్ పుష్పలత, పానల్ లాయర్ పుష్పలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, పానెల్ లాయర్స్ శిరీష్ చంద్ర, న్యాయవాది బాల నాగయ్య, జేజేబి మెంబర్ గిరిజ మరియు పారా లీగల్ వాలంటీర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు






**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 07 (నిజం చెపుతాం)బుధవారం వరి కొనుగోలు పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అదనపు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో నిర్వహించిన కొనుగోలు వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్ ఐ.సి నుండి పాల్గొన్నారు.జిల్లాలో వానకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, ఇంకా ఎక్కడైనా ధాన్యం ఉంటే నిబంధనల ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిన వాటిని మూసివేయించడం జరుగుతుందన్నారు.పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ బంగ్లాదేశ్ తో సమస్యలు ఉత్పన్నం అయినందున జనపనార దిగుమతి తగ్గి గన్ని బ్యాగుల ఉత్పత్తి పై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల రబీ సీజన్ లో సమస్యలు రాకుండా ఇప్పటికే ఇచ్చిన గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాల నుండి, రైస్ మిల్లర్ల నుండి వాపస్ తీసుకోవాలని సూచించారు. అన్ని బ్యాగులు తెచ్చి గోదాముల్లో భద్రపరచాలని ఆదేశించారు. సి.యం.ఆర్ బియ్యం ఇవ్వని మిల్లుల పై ఒత్తిడి తెచ్చి బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వడ్లు అమ్మిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా పౌర సరఫరాల అధికారి కాశి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, కోఆపరేటివ్ అధికారి బి. రాణి, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 252 సవరించాలి

**- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి టియుడబ్ల్యూజే హెచ్ 143 వినతి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 7, ( నిజం న్యూస్))జర్నలిస్టుల గుర్తింపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 252 ను అశాస్త్రీయంగా తీసుకురావడంతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని టియుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి కి బుధవారం వినతి పత్రం సమర్పించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం జర్నలిస్టులకు రెండు రకాల కార్డులు మంజూరు చేయడం సరైంది కాదన్నారు.రిపోర్టర్ అక్రిడేషన్ కార్డులు,డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇవ్వాలని జీవో నెంబర్ 252 తీసుకోవచ్చారు.సవరించి పాత పద్ధతిలో కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హనుమండ్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కరుణాకర్,ఉపాధ్యక్షులు రాసూరి లక్ష్మణ్,సహాయ కార్యదర్శి రాజకుమార్,గుంటి శ్రీధర్,సీనియర్ జర్నలిస్టులు చందర్,అంబాల కుమార్,వెంకటేశ్వర్లు,యాకయ్య, జాకీర్ హుస్సేన్,ఆలీం పాషా, పసునూరి యాకయ్య,నవీన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర నిర్మాణానికి ఇచ్చిన ప్రాధాన్యత పాలమూరుకు ఎందుకు ఇవ్వలేదు

- కర్వేన దగ్గర కుర్చీ వేసుకుని పూర్తి చేస్తామన్నార్రు సిఆర్ ఎందుకు చేయలేదు.
- ప్రాజెక్టుల పేరుతో బి ఆర్ ఎస్ వాళ్లు విహారయాత్ర చేస్తుండ్రు
- నార్లపూర్ లో మోటారు ఆన్ చేసి ముఖ్యమంత్రి హెలికాప్టర్ హైదరాబాద్కు చేరే లోగా బంద్ అయింది
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 07 (నిజం చెపుతాం)పాలమూరు రంగారెడ్డి నిర్మాణం పై నేడు ఆపు సోపాలు పడుతూ యాత్ర నిర్వహిస్తున్న నాయకులు ఆనాడు సిఆర్ ను పాలమూరు రంగారెడ్డి నిర్మాణం పై ఎందుకు ప్రశ్నించలేదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ప్రశ్నించారు.కాళేశ్వరం నిర్మాణం పై పెట్టిన శ్రద్ధ పాలమూరు రంగారెడ్డి నిర్మాణం పైన ఎందుకు పెట్టలేదని వారు ప్రశ్నించారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో భాగంగా కర్వేన రిజర్వాయర్ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం భూత్పూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అప్పటి సి ఎం కే సి ఆర్ అప్పటి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తో ప్రాజెక్టు దగ్గర కుర్చీ వేయి ఇక్కడే ఉండి పూర్తి చేసి పోతానని చెప్పి మీ ప్రభుత్వం అధికారం పోయే వరకు ఎందుకు పూర్తి చేయలేక పోయారని విమర్శించారు.బుధవారం జిల్లా కేంద్రం లోని నందిని సులో గల ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో భాగంగా 2023 లో నార్లపూర్ దగ్గర ఒక మోటారు ఆన్ చేసి అక్కడి నుండి చెంబులతో నీళ్లను తెచ్చి ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రతి గుడి దగ్గర జలాభిషేకం కార్యక్రమం ను అప్పటి బి ఆర్ ఎస్ నాయకులు చేసారని నార్లపూర్ లో మోటారు ఆన్ చేసినంక హెలికాప్టర్ లో కే సి ఆర్ ఇంటికి వెళ్లే వరకు మోటార్ బంద్ అయ్యిందన్నారు.అధికారం పోయిన తరువాత రెండు సంవత్సరాలకు నిద్ర లేచిన కే సి ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు, ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి తట్టుకోలేక ఒక ప్రెస్ మీట్ పెట్టి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడి అసెంబ్లీ కి వచ్చి మూడు నిముషాలు ఉండి వెళ్లిపోవడం హాస్యాస్పదమన్నారు.పది సంవత్సరాల కాలంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను పూర్తి చేయకుండా ఎందుకు పెండింగ్ లో పెట్టారని అధికారం లో ఉన్నప్పుడు అడుగలేక పదవి పోయిన తరువాత ప్రజలు తమను మరిచిపోతారని ఉమ్మడి జిల్లా మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లకు పని పాట లేక ప్రాజెక్టు ల పేరుతో విహారయాత్ర చేస్తున్నారని దుయ్యబట్టారు.రూ 27 వేల కోట్లు ఖర్చు పెట్టి పాలమూర్ రంగారెడ్డి ప్రాజెక్టు లో తల తోక లేకుండా పనులు చేసారని ఒక ప్రాజెక్టు లో పని పూర్తి కాకముందే ఇంకో ప్రాజెక్టు కు టెండర్లు పిలిచి వారి కమిషన్లు దండుకున్నారన్నారు.రూ 27 వేల కోట్లలో రూ 15 వేల కోట్లు పంపుల కోసం ఖర్చు చేసి కమిషన్లు జేబు నింపుకున్నారని చెప్పారు.మొత్తం 57 వేల కోట్లకు డిపి ఆర్ అనుమతి కోసం పెట్టినప్పుడు రూ 27 వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పనులు పూర్తి అయ్యాయని బి ఆర్ ఎస్ నాయకులు చెబుతున్నారు కదా ఎట్లా పూర్తి అయ్యినట్లు ఆ నాయకులే ప్రజలకు వివరించాలని సూచించారు.ఉమ్మడి పాలమూరు లో ప్రాజెక్టు లను పూర్తి చేసింది కాంగ్రెస్ పార్టీ అని ప్రాజెక్టు ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది గడిచిన 10 ఏండ్ల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు ల కోసం ఎంత ఖర్చు చేసింది అన్న విషయం పై చర్చ కు సిద్ధమా అని ఎమ్మెల్యేలు సవాలు విసిరారు.ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి సి ఎం రేవంత్ రెడ్డి అని 14 నియోజకవర్గం లలో ప్రతి గ్రామం, పట్టణం అభివృద్ధి చేసే బాధ్యత సి ఎం పై ఉందని అందులో భాగంగానే నేడు గ్రామ గ్రామాన సంక్షమ పథకాలు అమలవుతున్నాయన్నారు.నీవు సిరిసిల్ల ఎమ్మెల్యే నేను వనపర్తి ఎమ్మెల్యే నీవు పిచ్చి పిచ్చి గా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మదనపురం మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు ప్రశాంత్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు కార్యాచరణ పూర్తి చేసి సన్నద్ధం కావాలి







- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 07 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండిజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకుఅవసరమైన కార్యాచరణ పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. ఈనెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటోతో కూడిన ఎలక్ట్రోరల్ జాబితా ప్రచురించడంతోపాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టోరల్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. పురపాలక ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు.వీసీలో భాగంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటోతో కూడిన ఎలక్ట్రోరల్ జాబితా ప్రచురించడంతోపాటు, 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారిగా ఫోటో ఎలక్టోరల్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా,పురపాలక ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్ లను గుర్తించాలని, కౌంటింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధత కావాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అన్ని విధాలుగా ప్రభుత్వ సహకారం ఉంటుంది

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి
- స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 07 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా సంక్షమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జిల్లాలోని 730 మంది దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ప్రణాళిక సంఘం అధ్యక్షుడు, స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, ఆలింకో డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, గ్రిడ్ కార్యనిర్వహక సంచాలకులు యం.. రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు తాము తప్పు చేయడం వల్ల అంగ వైకల్యం రాదని, శిశువు గర్భంలో ఉన్నప్పుడు జన్యుపరమైన సమస్యల వల్ల లేదా పోలియో వ్యాధి వల్ల వస్తుందన్నారు. తమ మిత్రులలో ఒకరు దివ్యాంగుడు అయితే ఇతర స్నేహితుల కంటే దివ్యాంగుడైన స్నేహితుడిని ఎక్కువగా ప్రేమ ఆప్యాయతలు చూపాలని సవ్యాంగులను సూచించారు.కళ్ళు లేని వారికి స్పర్శ ద్వారా చదువుకునే అవకాశం కల్పించిన లూయిస్ బ్రెయిలీ, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహిత జైపాల్ రెడ్డి, దివ్యాంగులైన ఐ. ఎ.ఎస్., క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన దివ్యాంగులను స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని నిరూపించాలని ఉద్బోధించారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి కి దరఖాస్తులు తీసుకొని వచ్చే దివ్యాంగుల సమస్యలకు మొదటి ప్రాధాన్య ఇచ్చి పరిష్కరిస్తున్నామని తెలియజేశారు. దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల సంక్షమ భవనానికి 1000 గజాల స్థలం కేటాయించడం జరిగిందని, అట్టి స్థలంలో భవన నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు. దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని, సమాజంలోని అన్ని రంగాల్లో సకలాంగులతో సమానంగా పోటీ పడుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొంత ఆలస్యం అయినప్పటికి దివ్యాంగులకు ఇస్తామని ఏదైతే మేనిఫెస్టోలో పొందుపరిచామో వాటిని ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా తరపున జిల్లాలోని దివ్యాంగులకు 70.73 లక్షల విలువ గల ఉపకరణాలు 728 మంది దివ్యాంగులకు ఇస్తున్నందుకు యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేషన్లు సి.ఎస్.ఆర్., ఎ.డి.బి నిధులు వనపర్తి జిల్లాకు అత్యధికంగా కేటాయించి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో జిల్లాలోని 730 మంది దివ్యాంగులకు రూ. 70.73 లక్షల విలువగల ఉపకరణాలు ఉచితంగా అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వైకల్యం అనేది శరీరానికి మాత్రమే కానీ అనుకున్న లక్ష్య సాధనకు కాదని, దివ్యాంగులు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలు సాధించాలని సూచించారు. వీటిలో బ్యాటరీ ట్రై సైకిల్ 97, వినికిడి యంత్రాలు 44, చంక కర్రలు 178 అడ్జస్టబుల్ వాకింగ్ స్టిక్ 108, ట్రై సైకిల్ 149, టిఎల్ఎం కిట్ 30 వంటి ఉపకరణాలు 728 మందికి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు జనవరి 21న ప్రత్యేకంగా దివ్యాంగులకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, దీనిని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులు అధైర్య పడవద్దని లక్ష్య సాధనలో సకలాంగులతో ఎందులోను తక్కువ కాదని వివరించారు. ఐ.ఎ.ఎస్ గా ఎదిగి సేవలు చేస్తున్నారన్నారు. దివ్యాంగుల క్రికెట్ జట్టు భారత దేశానికి కప్ గెలిచి పెట్టిందని గుర్తు చేశారు.ఆర్టిఫీషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల నుండి దివ్యాంగులకు ఉపకరణాలు అందించడం జరుగుతుందన్నారు. దేశములో దివ్యాంగులు ఎక్కడ ఉన్న అలింకో సంస్థ గ్రామస్థాయిలో చేరుకొని వారికి అవసరమైన ఉపకరణాలు అందిస్తుందన్నారు. గ్రిడ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా కార్యనిర్వహక సంచాలకులు యం.కే. రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు ఉపకరణాలు అందించే అవకాశం కల్పించినందుకు జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు గ్రిడ్ 24 గంటలు అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.జనవరి 4న లూయిస్ బ్రెయిలీ 217వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివ్యాంగురాలైన గాయత్రి చేతుల మీదుగా కేక్ కట్ చేశారు.ముఖ్య అతిథుల చేతుల మీదుగా దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.మైనారిటీ సంక్షమ శాఖ ఆధ్వర్యంలో 20 మంది మైనార్టీలకు ఒక్కొక్కరికి రూ. 30 వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, డి. డబ్ల్యు. ఒ సుధారాణి, జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి అఫ్జలుఫిన్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

- ప్రాణాపాయం నుంచి కాపాడిన 108 సిబ్బంది ఉ ఈఎంటీ రవి, పైలట్ ఫాక్రుద్దీన్

కొత్తగూడ మండల రిపోర్టర్ జనవరి 7( నిజం న్యూస్)గంగారాం మండలం కోడిశలామిట్ట క్రాస్ రోడ్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన సురేష్ కు కుడి కాలు విరగడంతో పాటు తీవ్ర రక్తస్రావం జరిగింది. అలాగే కొమురయ్య, లచ్చయ్యలకు కుడి భుజం, కాలు భాగాల్లో గాయాలు తగిలాయి.సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ రవి, కవితలు గాయపడిన వారికి తక్షణమే ప్రథమ చికిత్స అందించారు. గాయాలు తీవ్రంగా ఉండటంతో మరో అంబులెన్స్ సహాయంతో పైలట్ ఫాక్రుద్దీన్, వెంకటేష్లు సమయస్ఫూర్తితో బాధితులను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.108 సిబ్బంది వేగవంతమైన స్పందన వల్ల గాయపడిన వారి ప్రాణాలు కాపాడబడ్డాయని స్థానికులు ప్రశంసించారు.

# ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 07: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఎఫ్ఐ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యారంగా సమస్యల పైన పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీకి ప్రత్యేకమైన అభినందనలు కమిటీకి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజు మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారికి జిల్లా కమిటీ పక్షన ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వాటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో వంశీ, రాకేష్, కార్తిషా, అఖిల, శ్రావణ్, కుమార్ లు పాల్గొన్నారు.

# మానవాళికి మట్టి ప్రాముఖ్యతను తెలియజేసే వినూత్న కార్యక్రమం - లిమట్టిని తాకిన చేతులు

జడ్చర్ల జనవరి 7, (నిజం చెపుతాం)మానవ జీవితానికి, మొక్కల పెరుగుదలకు మట్టి ఎంత కీలకమో విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల వృక్ష శాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 , ఆధ్వర్యంలో మట్టిని తాకిన చేతులు అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రకృతికి మరింత దగ్గరగా తీస్తుళ్లే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా మట్టి ప్రాముఖ్యత, మట్టి నిర్మాణం, మట్టిలో నివసించే సూక్ష్మజీవులు మొక్కల పెరుగుదలలో పోషించే పాత్ర, అవి మానవ జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే అంశాలపై విద్యార్థులకు విశదంగా వివరించారు. మట్టిలో ఉన్న జీవవైవిధ్యం వలన నేల సారవంతమై, పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయనే విషయాన్ని ప్రాయోగికంగా తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయంగా నర్సరీ కోసం మట్టి సంచులు సిద్ధం చేసి, మట్టిని చేతులతో తాకుతూ నాటే ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ అనుభవం విద్యార్థుల్లో పర్యావరణంపై ప్రేమను పెంపొందించడంతో పాటు, ప్రకృతిని సంరక్షించాల్సిన బాధ్యతను గుర్తుచేసింది.మట్టిని కేవలం సహజ వనరుగా కాకుండా జీవానికి ఆధారమైన అమూల్య సంపదగా భావించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా వృక్ష శాస్త్ర విభాగం బలంగా తెలియజేసింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఆసక్తికరంగా, విజ్ఞానపరంగా మరియు ప్రేరణాత్మకంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో వృక్షశాస్త్రం విభాగాధిపతి డా. డి. నర్మద, గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య, అధ్యాపకురాలు లత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.వృక్షశాస్త్ర విభాగాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య అభినందించారు.

# సిస్టర్ క్వారీలతో అక్రమాల్లో
# తిష్ట పలుగుల "8"







- శాఖ ప్రధాన కార్యాలయం.నుండి, అక్రమాలకు సహకారం.
- పలుగుల8, దే కాదు, మరికొన్ని క్వారీలు, ప్రారంభించి అక్రమాలకు సిద్ధం.
- సిస్టర్ క్వారీల్లో దొంగ లారీలు, ఝూట్కా బకేట్,తో అదనపు ఇసుక రవాణా, చేసిన శాఖ నిశ్శబ్దం.
- మామూళ్లకు బానిస అయి,ప్రిన్సిపల్ సైక్రటరీ ఆదేశాలు అమలుకు చేయని టీజీఎండిసి.
- మైనింగ్ శాఖ తక్షణ చర్యలకు ఆదేశించి, ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూడాలి.

మహాదేవపూర్,జనవరి 7( నిజం న్యూస్) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పరిధిలో పలుగుల8 ,పేరుతో నిర్వహించబడుతున్న ఇసుక క్వారీ, అక్రమ ఇసుక రవాణా తోపాటు, దొంగ లారీల్లో ఇసుక రవాణా, లోడింగ్ పేరుతో అదనపు వసూళ్లు, ఈ ప్రాంతంలో ఇసుక క్వారీల నిర్వహణ, కొన్ని సిస్టర్ క్వారీలను ఏర్పాటు చేసుకొని, గత సంవత్సరం మార్చి నెల 6 తేదీ నుండి తమ అక్రమ సామ్రాజ్యాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో ఇసుక పాలసీ అమలవుతున్న క్రమంలో టీజీఎండిసి పలుగుల ఎనిమిది కాంట్రాక్టర్ కు కాసులకు కక్కుర్తి పడి, అధికారులు సిబ్బంది పరోక్షంగా కాకుండా ప్రత్యక్షంగా, అదనపు ఇసుక రవాణా కొరకు అలాగే లోడింగ్ చార్జీల పేరుతో టీజీఎండిసి సిబ్బంది వసూళ్లు చేసి ఇవ్వడం కూడా జరిగింది. కానీ పలుగుల ఎనిమిది కాంట్రాక్టర్ పలుకుబడి, ఆషామాషీ కాదు, టీజీఎండిసి శాఖ సిబ్బంది నుండి అధికారి వరకు కాంట్రాక్టర్ గుప్పిట్లో ఉండడం, గత సంవత్సరం ప్రారంభం నుండి, నేటి వరకు పలువుల 8 ఇసుక క్వారీపై, శాఖ ఏలాంటి చర్యలు తీసుకోలేదు, అక్రమాలపై గనులు భూగర్భ జల శాఖ, తక్షణ చర్యలను కూడా పక్కదారి పట్టించి పలుగుల8, ఇసుక క్వారీలో అక్రమాలు అదనపు వసూళ్లకు ప్రోత్సహిస్ట్ టీజీఎండిసి స్హకరించడం జరుగుతుంది.

**శాఖ ప్రధాన కార్యాలయం నుండి, అక్రమాలకు సహకారం...**

పలువుల 8 ఇసుక క్వారీ, పేరుతో పాటు కాంట్రాక్టర్ పలుకుబడి, శాఖ అధికారులు సిబ్బందికి, కాసుల పంటకు ఒక వరమే, ఇసుక క్వారీలోని ఎస్ఆర్ఏల నుండి మొదలుకొని, అధికారులతో పాటు ప్రధాన కార్యాలయం వరకు, పలుగుల 8 ఇసుక క్వారీ కాంట్రాక్టర్ పేరు, ఇసుక క్వారీ తో పాటు కాంట్రాక్టర్ కు సంబంధించిన మరికొన్ని సిస్టర్ క్వారీల వ్యవహారం అంతా, టీజీఎండిసి ప్రధాన కార్యాలయంలో, పరిచయం, అక్రమాలు, అంతా బహిర్గతమే, ఉన్నత అధికారుల ప్రోత్సాహంతోనే, పలుగుల ఎనిమిది నాటి నుండి నేటి వరకు, వసూళ్లలో రారాజుగా మారడానికి ప్రధాన కారణం కూడా, పీజీఎండిసి శాఖ, ఏ ఒక్క సిబ్బంది, అధికారి కూడా, పలుగుల 8 ఇసుక క్వారీలో అక్రమాలకు, ప్రశ్నించే సత్తా లేదు, పై అధికారుల పలుకుబడి శాఖ ప్రధాన కార్యాలయం నుండి, పూర్తి మద్దతుతో, కాంట్రాక్టర్ ఇప్పటికీ లక్షల రూపాయల సొమ్ము చేసుకోవడం జరిగింది.

**పలుగుల ఎనిమిదే కాదు, మరికొన్ని క్వారీలు, ప్రారంభించి అక్రమాలకు సిద్ధం..**

టీజీఎండిసి శాఖను గుప్పిట్లో పెట్టుకుని, అక్రమాల్లో రారాజుగా కొనసాగుతున్న పలుకుల 8, ఇసుక క్వారీ గుట్టు చప్పుడు కాకుండా, గతం నుండి కొన్ని సిస్టర్ క్వారీలను, నిర్వహించి, పెద్ద మొత్తంలో అక్రమ ఇసుక రవాణా ఝూట్కా బైట్ వ్యవహారం కొనసాగించింది. ప్రస్తుతం పలువుల 8 కాకుండా మరో రెండు క్వారీలను సైతం, సిద్ధం చేసుకుని డంపింగ్ నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం ఈ కాంట్రాక్టర్ పరిధిలో, పలుగుల 8 తో పాటు మరో మూడు క్వారీలు, వాటిలో ఒక క్వారీ క్వాంటిటీ పూర్తి కావడం జరిగింది. మరో రెండు క్వారీలు మరికొద్ది రోజుల్లో ఇసుక రవాణాకు సిద్ధం కావడం జరుగుతుంది. ఇప్పటికే ఒక క్వారీలో అదనపు వసూళ్లు దొంగ లారీలు ఇసుక రవాణా చేసి, ప్రస్తుతం పెద్ద మొత్తంలో అక్రమ వసూళ్లతో, పలుగుల ఎనిమిది ఇసుక క్వారీ కొనసాగిస్తూ, మరో రెండు ఇసుక క్వారీలు సిద్ధం చేసుకుని, పెద్ద మొత్తంలో అక్రమాల వ్యవహారం కొనసాగించుటకు, సిద్ధం చేసుకోవడం జరుగుతుంది పలుగుల ఎనిమిది ఇసుక క్వారీ కాంట్రాక్టర్.

**సిస్టర్ క్వారీల్లో దొంగ లారీలు, ఝూట్కా బకేట్,తో అదనపు ఇసుక రవాణా, చేసిన శాఖ నిశ్శబ్దం...**

సిస్టర్ క్వారీలను ఏర్పాటు చేసుకొని పెద్ద మొత్తంలో అక్రమాలకు పాల్పడుతున్న పలుకుల 8 ఇసుక క్వారీ కాంట్రాక్టర్ పై టీజీఎండిసి శాఖ రోజు రోజుకు మరింత ప్రేమను చూపుతోందే తప్ప, చర్యలకు మాత్రం ససే మీరా అంటూ ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ క్వారీ కాంట్రాక్టర్ కు మరింత, అక్రమాలకు ప్రోత్సహించడం స్పష్టంగా కనబడుతుంది. గతంలో నిర్వహించిన ఇసుక క్వారీలో, టీజీఎండిసి శాఖలో రిజిస్టర్ కానటువంటి, లారీల్లో పెద్ద మొత్తంలో దొంగ లారీలు ఇసుక రవాణా చేసిన, అదనపు ఇసుక అక్రమ వసూళ్లు, లోడింగ్ పేరుతో 5000 రూపాయలు వసూలు చేసిన టీజీఎండిసి శాఖ పట్టించుకోలేదు, దీనికి ప్రధాన కారణం కాంట్రాక్టర్ శాఖ ప్రధాన కార్యాలయంలో తన పలుకుబడిని ఉపయోగించి శాఖకు కాసుల పంట పండించడంతో, అధికారులు చర్యలకు వెనకడుగు వేయడం జరిగింది. అదేవిధంగా మరొకసారి, పలుగుల 8 కాంట్రాక్టర్ పెద్ద మొత్తంలో లోడింగ్ చార్జీలతో పేరుతో వసూళ్ల పర్వం, బయటపడడంతో, గనులు మరియు భూగర్భ జల శాఖ ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్యలకు ఆదేశించినప్పటికీ, టీజీఎండిసి మాత్రం, పలుగుల 8 ఇసుక క్వారీ పై మరింత ప్రేమ చూపెడుతూ చర్యలకు ససే మీరా అనడం, హాట్ టాపిక్ గా మారడం విశేషం.

**మైనింగ్ శాఖ తక్షణ చర్యలకు ఆదేశించి, ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూడాలి...**

పలుగుల ఎనిమిది ఇసుక క్వారీ, కాంట్రాక్టర్ వ్యవహార తీరు, ప్రత్యక్షంగా పరోక్షంగా టీజీఎండిసి సహకారం, అక్రమ ఇసుక రవాణా ఇసుక మాఫియాకు, శ్రీకారం చుట్టడం జరుగుతుందని, ప్రిన్సిపల్ సైక్రటరీ ఆదేశాలకు టీజీఎండిసి అమలు పరచకపోవడం తో స్పష్టంగా కనబడుతుంది. పలుగూల 8 ఇసుక క్వారీ, లోడింగ్ పేరుతో అక్రమాల భాగవతం, మరో రెండు సిస్టర్ క్వారీలు నిర్వహించి, ఇంత మొత్తంలో అక్రమ వసూళ్లకు, దొంగ లారీల్లో ఇసుక రవాణాకు, సిద్ధమై పెద్ద మొత్తంలో లక్షల రూపాయలు సొమ్ము చేసుకుని, ప్రభుత్వ ఖజానాకు గండి పడక ముందే మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పలుగుల 8 ఇసుక క్వారీ తో పాటు, కాంట్రాక్టర్ సిస్టర్ క్వారీల కు సంబంధించి, తక్షణ చర్యలు అలాగే, అగ్రిమెంట్ రద్దు చేయుటకు, ఆదేశాలు జారీ చేయాలని, లారీ డ్రైవర్లు అలాగే మండల ప్రజలు కోరుతున్నారు.

## జనవరి 13న, జాబ్ మేళా నిర్వహణ..

**- జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్**

రామగుండం జనవరి 7 (నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలోని, నిరుద్యోగ యువతి,యువకులకు వివి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ సంస్థలో 90 ఖాళీల కోసం జనవరి 13న రోజున,జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు..జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివి మోటార్స్ హైదరాబాద్ సంస్థలో మొత్తం 90 ఖాళీల కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడం జరుగుతుంది.టెన్త్ ఇంటర్,డిగ్రీ వారికి ఎలక్ట్రిక్ వెహికల్స్ కి సంబందించిన విభాగంతో హైదరాబాద్ లో ఉచిత శిక్షణ (మహీంద్రా కమర్షియల్ ఒ ట్రాక్టర్స్ మహీంద్రా ప్యాసింజర్ వెహికల్స్,ఆడి ప్రైమరీ కార్స్,జాన్ డీర్ ట్రాక్టర్స్,ఐచర్ ట్రక్స్, బజాజ్ మోటార్ సైకిల్స్,ఎస్ఫీల్డ్ ఇండియా మోటార్ సైకిల్స్,బజాజ్ ఆటో,టివిఎమ్,నిస్సాన్ ప్యాసింజర్ వెహికల్స్ రెనాల్ట్ కార్స్ ) కంపెనీలో ఉద్యోగాలు కల్పించబడతాయని,ఐ.టి.ఐ,డిప్లమా,బిటెక్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు నేరుగా ఉద్యోగాలుకల్పించబడును. ఎలక్ట్రిక్ వెహికల్ ఇవి సర్వీస్ టెక్నీషియన్ కు అర్హత పదవ,తరగతి ఐటిఐ,డిప్లమా ఇంటర్, ఆటోమోటివ్ సర్వీస్ సలహాదారు డిప్లొమా, బి.టెక్ ,బిఇ ఉచిత బోజనం,ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంటర్ ,డిప్లొమా,డిగ్రీ పాస్ వసతి కల్పించబడును డిగ్రీ, డిప్లమా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని,వీరి వయస్సు18-35 లోపు, ఉండాలని,తెలిపారు.ఆసక్తి ఉన్నవారు జనవరి 13న ఉదయం 10 గంటల నుండి, మధ్యాహ్నం 1గంట వరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 7729992061, 9246260743, 8985336947, 8121262441ఫోన్ నెంబర్ నందు, సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బీసీల కోసం చట్టభద్ధమైన సబ్ ప్లాన్ అమలు చేయాలి. టీఆర్పి అధ్యక్షుడు రవి పటేల్

**- కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతి పత్రాలు.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 07: తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు, అలాగే రాష్ట్ర కమిటీ సూచనల ప్రకారం, బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో వివిధ మండలాల అధ్యక్షులతో కలిసి జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలవుతున్న విధంగానే, బీసీల కోసం కూడా చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్షన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు, సామాజిక-ఆర్థికంగా ముందుకు రావాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్, చట్టపరమైన రక్షణ అత్యవసరం అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న సబ్ ప్లాన్ తరహాలోనే బీసీలకు కూడా ప్రత్యేక సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని పార్టీ బలంగా విశ్వసిస్తోందని అన్నారు. బీసీల కోసం కేటాయిస్తున్న నిధుల విషయంలో ప్రభుత్వాలు పారదర్శకంగా ఖర్చు చేయడంలో విఫలమవుతున్నాయని ఆరోపించారు. దీనికి ఉదాహరణగా 2014ఉ15 ఆర్థిక సంవత్సరంలో ₹431 కోట్లు కేటాయించగా, ఖర్చు చేసింది కేవలం ₹109 కోట్లు మాత్రమే.2016ఉ17లో ₹4000 కోట్లు కేటాయించగా, ₹2000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.2018ఉ19లో ₹5000 కోట్లు కేటాయించగా, ₹3000 కోట్లు మాత్రమే వినియోగించారు. ఈ విధంగా 2014 నుంచి 2021 వరకు బీసీలకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం 26 శాతం కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. అలాగే, కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం, బీసీలకు ప్రతి బడ్జెట్‌లో ₹20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, మోటుపతులు సమ్మయ్య, కొత్త మహేష్, రొడ్డ శ్రీనివాస్, గోనె ముకుందం తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అంటేనే జనాల కోసం..



**- ముమ్మరంగా బీసీ జనసేన కమిటీల నియమాలు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు గా ఎల్పాటి రాజ్ కుమార్ ఎన్నిక.**

జడ్చర్ల జనవరి 7, (నిజం చెపుతాం)లిహాజరైన జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పగ్రామాల్లో బీసీలకు ఉన్న సమస్యలు,అవసరరాలు గుర్తించి పరిష్కారం చూపడమే బీసీ జనసేన ముందడుగు వేస్తుందని వెల్లడించారు జాతీయ బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్పు...బుధవారం పట్టణంలో నియోజకవర్గం అధ్యక్షులు జక్కుల జలజ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, అధ్యక్షని నియమించారు వికారాబాద్ జిల్లా అధ్యక్షన్ని ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు కత్తిచంద్రశేఖర్ అప్ప,జిల్లా మహిళా అధ్యక్షులు కాటం భాగ్యలక్ష్మి గౌడ్,జిల్లా అధ్యక్షులు గా బోయ చెన్నయ్య,గౌరవ అధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,గద్దమిది రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ,,, గ్రామాలు,మండలాలు,నియోజకవర్గాల వారీగా బీసీ జనసేన కమిటీలకు శ్రీకారం చుట్టడమే మా అంతిమ లక్ష్యం అన్నారు.ముఖ్యంగా పాఠశాలలో,హాస్టల్లల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు,ఇబ్బందులను పరిష్కారం చూపి వారికి అవగాహనా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బీసీ జనసేన అంటేనే జనాల కోసం అనేలా ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ జనసేన అధికార ప్రతినిధి జక్కుల స్రవంతి ముదిరాజ్,టౌన్ అధ్యక్షులు రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి సుకన్య చారి,శ్రీధర్ వర్మ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎస్బి బాలు తదితరులు పాల్గొన్నారు...

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి కిసాన్ మోర్చా నాయకులు



జడ్చర్ల జనవరి 7, (నిజం చెపుతాం)పాలమూరు రంగారెడ్డి కరివెన (భూత్ పూర్ మండలం) ప్రాజె క్టులో, పరిసర ప్రాంతాలల్లో మాజీ మంత్రులు త్రిమూర్తులు,మాజీ ఎమ్మెల్యేలు గజ దొంగలు పర్యటించి భూములు కోల్పో యిన భూ నిర్వాసితులను గ్రామాలలో ఈ నాయకులు అడు క్కుంటున్నారు, త్వరలో ౖసిఆర్ పర్యట నకు ముందు ప్రాజెక్టులను సందర్శిస్తున్నారు,ౖసిఆర్ కు జైకొట్టా లని రైతులను కలుస్తున్నారు.కాని రైతులు ౖసిఆర్ పర్యటనకు వస్తే భూ నిర్వాసితులు ఆ పర్యటనను అడ్డు కోవాలని ఆలోచనతో అందుకు నిర సనగా ౖసిఆర్ దిఅబశ్రీశ్రీష్టి బొమ్మను ఎమ్మార్వోఆఫీస్ దగ్గర అంబేద్కర్ చౌర స్తా దగ్గర మంగళవారం యం బి బాలకృష్ణ బిజెపికిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వ ర్యంలో ౖ.జైపాల్ రెడ్డి బాల్రాంరెడ్డి శేకర్ రెడ్డి ఫకీర్ జహంగీర్ పాశ శంకర్ నాయక్ క్రిష్ణయ్య బషీర్ ఖాజా లక్ష్మపార్వతమ్మ రాంచంద్రమ్మ క్రిష్ణమ్మ నాగరాజు ఆంజనేయులు, కరివెనప్రాజెక్టు ఆలూరు,బూరుగు పల్లి భూ నిర్వాసిత బాధిత రైతులు దహనం చేయడం జరిగింది.(1)భూనిర్వాసి తులకు ఇంటి కొక ఉద్యోగం(2)123 జీవోను కోర్టు కొట్టివేసి,2013,2016, 2017 లేక అంతకంటే ఎక్కువ గా రైతులకు మేలైన లాబదాయక మైన చట్టాన్ని ఎందుకు అమలు పర్చలేదు పునరా వాసం, పునర్ నిర్మాణం, కరివెన ప్రాజె క్టు భూనిర్వాసిత బాధిత రైతు లకు ఎందుకు అమలుపర్చలేదు, న్యాయం చేయలేదు,ప్తతి ప్రాజె క్టుకు ఒక జీఓతీసి ఆ ఆ ఎమ్మెల్యే లతో కక్రుతి పడి మనుషులు తినని,కుక్కలు తినే అశిద్దం తిన్నవా. ఈరాష్ట్రా నికి ఒక ముఖ్య మంత్రివై వుండి,కోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంగించి ఒక్కో ప్రాజెక్టుకు ఒక జీఓ తీసి మమ్ములను నాశనం చేసి మీరు అలీబాబా 40 దొంగలు మళ్ళీ ఏం మొఖం పెట్టుకొని పాల మూరు కరివెన ప్రాజెక్టుకు వస్తారు, భూ నిర్వాసిత రైతలు సిద్దంగా ఉన్నారు, మీకు చెప్పులు, సీపిర్లతో స్వాగతం పల్కటానికి, సిద్దంగా వున్నం. మాప్రాణా లైనా అర్పిస్తాం, కానీ మీదరిద్రం మొకాలను మాత్రం తప్పని సరిగా అడ్డుకుంటాం, ఇది మీకు ముందుగానే హెచ్చరికగా దిష్టి బొమ్మ దహనం చేసినాం

## పిఆర్ టియూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ తిరుపతి.




బయ్యారం:జనవరి.07.(నిజం చెపుతాం)బయ్యారం మండలం పిఆర్ టియు అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పిఆర్ టియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బయ్యారం ఎస్ఐ తిరుపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తీర్చే ఏకైక సంఘం పిఆర్టియు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్,రవి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు సునీత,పల్లవి,సంఘ బాధ్యులు రామారావు,రమేష్,భాస్కర్ చారి, నరసింహారావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎంలో దొంగల బీభత్సం




జడ్చర్ల జనవరి 7, (నిజం చెపుతాం)రాజాపూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి ముఖ్య కూడలిలో ఉన్న ఇండియా 1 ఏటీఎంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు, ఇటుక పెల్లలతో ఏటీఎంను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. ఈ విషయమై బుధవారం ఉదయం రాజపూర్ ఎస్ఐ శివానంద్ గౌడ్, పలువురు నాయకులు పరిశీలించారు. సిసి టీవీ ఫుటేజ్ ద్వారా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తామన్నారు.

## నల్లకుంటలో చేరిన కలుషిత నీరు భారీగా చేపలు మృతి



జడ్చర్ల జనవరి7, (నిజం చెపుతాం)జడ్చర్ల మినీ ట్యాంక్ బండ్ గా పిలవబడే నల్లకుంట లో కొన్ని వేల చేపలు దుర్మరణం. కలుషిత నీరు చేరడం వలన ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తుంది. అధికారులు నాయకులు వెంటనే స్పందించి నల్లకుంట మినీ ట్యాంక్ బండ్ శుభ్రం చేయాలి. లేదంటే ఆ ఏరియా లో చేపలు కుళ్ళిన వాసన తో ఆ చుట్టూ ఉన్న ప్రజలకు ఇంకా ఎక్కువ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అని జనసేన నాయకుడు అమరవాది ప్రభు ( జనసేన జడ్చర్ల) తెలియజేశారు

# అమాలి కార్మికులకు వెంటనే సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలి..

### ఉ హోల్ హమాలి సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న




మహబూబాబాద్, 07,జనవరి, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా హమాలీలకు వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ సంక్షమ పథకాలు అమలు చేయాలని హోల్ హమాలి సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు.అమాలి కార్మికుల అడ్డాల వద్ద, మిల్లుల ప్రాంతాలలో, వ్యవసాయ మార్కెట్ కూలీల వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాగన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఏడు లక్షల మంది హమాలీలు వివిధ సంస్థలలో పనిచేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ హమాలీలు, చాట్ కేంద్రాలు, రైస్ మిల్లులు, దాల్ మిల్లులు, బజారు ముఠాలు, గ్రామీణ ప్రాంతాలు, సివిల్ సప్లై, జిసిసి, స్టేట్ వేర్‌హౌస్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలలో హమాలీలు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు ప్రతి మండలంలో హమాలీలకు ప్రత్యేక కాలనీలు ఏర్పాటు చేసి, ఇండ్లు లేదా ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు గానీ, ప్రస్తుత ప్రభుత్వం గానీ భవన నిర్మాణ కార్మికుల తరహాలో హమాలీలకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతో పాటు పెన్షన్, పిల్లల స్కాలర్షిప్, ప్రమాద బీమా వంటి పథకాలు అమలు చేయాలని కోరారు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న హమాలీలకు ప్రభుత్వమే గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తెలిపారు. అత్యంత నిరుపేద హమాలీలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు గోదాములు, పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, విశ్రాంతి గదులు, సైకిల్ షెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. హమాలీలు పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, హేమ మహేందర్, రవి, లక్ష్మణ్, నవీన్, సేవియా వెంకటనారాయణ, గణేష్ రాజు, శ్రీరామ్, బిచ్చు నరేష్, వినోద్, శ్రీనివాస్, లాలు, చందు, లింగ, రాజేష్, సారయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరకు ఖని:ఆర్టీసీ సర్వం సిద్ధం




రామగుండం జనవరి 7,( నిజం న్యూస్)మేడారం మహా జాతరను పురస్కరించుకొని, తేది.06.01.2026, మంగళవారం రోజున, బి.రాజు,రీజినల్ మేనేజర్,కరీంనగర్ రీజియన్ గోదావరిఖని డిపోను సందర్శించి,పో సూపర్వైజర్లకు, డ్రైవర్,కండక్టర్ మరియు గ్యారేజి సిబ్బందితో సమావేశం నిర్వహించినారు.ఇట్టి సమావేశంలో బి. రాజు,రీజినల్ మేనేజర్, కరీంనగర్ రీజియన్ మాట్లాడుతూ...ఈ నెల 25 వ తేది నుండి,జరుగు మహా మేడారం జాతరకు వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా సౌకర్యాన్ని కల్పించాలని,డిపో ఉద్యోగులంతా అంకిత భావమతో..పనిచేయాలని సూచించినారు.ఇట్టి సమావేశంలో.. 29.002,రీజినల్ మేనేజర్,కరీంనగర్ రీజియన్,ఎస్.భూపతి రెడ్డి,డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కరీంనగర్, పి.మల్లేశం,డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) కరీంనగర్, యం.నాగభూషణం, గోదావరిఖని డిపో మేనేజర్,.గీతాకృష్ణ, ఆసిస్టంట్ మేనేజర్(ట్రాఫిక్), యం.సంధ్యారాణి, ఆసిస్టంట్ ఇంజినీర్(మెకానికల్),ఎంప్లాయూస్ వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ రవీందర్ రెడ్డి, పద్మావతి గౌడ్ మరియు అధిక సంఖ్యలో డిపో ఉ ద్యోగులు పాల్గొన్నారు.

# ఎవరు కూడా అధైర్య పడవద్దు ప్రజా ప్రభుత్వంలో సమస్య పరిష్కారం చేస్తాం






### - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళ స్వశక్తి సహకార సంఘాల మహిళలతో సమావేశమైన,ఎమ్మెల్యే

రామగుండం జనవరి 7, (నిజం న్యూస్)మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడితేనే కుటుంబం,సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.స్వశక్తి సహకార సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి,ఆత్మవిశ్వాసంతో నిలబడుతున్నారని అభినందించారు.మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం శాసనసభ్యులు సూచించారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీస్కుల్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మహిళల సాధికారతే తన ప్రధాన లక్ష్యమని,ఎల్లప్పుడూ స్వశక్తి సంఘాల వెంట ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో..స్వశక్తి సంఘాల ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖని: నూతనంగా పునర్నిర్మాణం చేసిన, వన దేవతలకు ఘనంగా పూజలు..





### - పూజలు ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు

రామగుండం జనవరి 7, (నిజం న్యూస్)సమ్మక్క-సారలమ్మ గద్దెలను పునఃనిర్మాణం చేపట్టి, పూజలు చేసిన, రామగుండం ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు.ఈ సందర్భంగా..ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్థానిక భక్తుల సౌకర్యార్థం,భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచే విధంగా గద్దెల పునఃనిర్మాణ పనులను ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసినట్లు తెలిపారు. రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతర వేడుకలను అధిక సంఖ్యలో..భక్తులు పాల్గొనటానికి అనుగుణంగా.. అద్భుతంగా,పూర్తి ఏర్పాట్లతో నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ మహాజాతర సందర్భంగా, ఆకస్మిక జనసంచారం, భద్రత,తాగునీరు, విద్యుత్,శానిటేషన్ తదితర సౌకర్యాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి,అధికారుల సమన్వయంతో..చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో.. ప్రజాప్రతినిధులు, అధికారులు,స్థానిక ప్రముఖులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో..ముందస్తు సంక్రాంతి సంబరాలు




రామగుండం జనవరి 7,( నిజం న్యూస్)గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని,స్థానిక సంజయ్ గాంధీనగర్ లో గల,శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాల వేడుకలను ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం అధ్యక్షులు పొలవేణి నరేష్ మరియు ఉపాధ్యక్షులు గర్వందుల శ్రీకాంత్ గౌడ్,కార్యదర్శి కూసం చరణ్ తేజ ముఖ్య అతిథులుగా విచ్చేసి, పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా,వారు మాట్లాడుతూ...సంక్రాంతి అంటే కేవలం పండగ మాత్రమే కాదని ప్రేమానురాగాలను, అనుబంధాలను బలపరిచే పర్వదినమని,మన భారతదేశం విభిన్న సంస్కృతులకు సాంప్రదాయాలకు పుట్టినిల్లు కాబట్టి వాటిని నేటి తరాలకు అందించటానికి పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు,పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.అనంతరం వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు.పాఠశాల ప్రాంగణమంతా భోగి మంటలు,రంగవల్లులు, పతంగుల ఎగురవేయడం,వివిధ నృత్య ప్రదర్శనలతో, రకరకాల కార్యక్రమాలతో.. మారుమ్రోగిపోయింది.ఈ కార్యక్రమంలో..పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి వర్మ, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి,ఏవో సందీప్, ఉపాధ్యాయుని ఉ పాధ్యాయులు, తల్లిదండ్రులు,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని,కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దంపతులు





### - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

రామగుండం జనవరి 7, (నిజం న్యూస్)ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మరియు మనాలి ఠాగూర్ చేతుల మీదుగా,నూతన సంవత్సరం సందర్భంగా,నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ ప్రాంత ప్రజలకి నూతన సంవత్సర క్యాలెండర్ మరియు ఆర్ ఎం సి గత పాలక వర్గంలో కందుల సతీష్,స్వరూప కార్పొరేటర్ గా ఉన్న సమయంలో.. చేసిన అభివృద్ధి పనులు మరియు పాంప్లెంట్ నూతన క్యాలెండర్, రామగుండం ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనులతో,నూతన సంవత్సర,సంక్రాంతి ఉగాది శు భాకాంక్షలు తో.. క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ ప్రాంత ప్రజలకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,కొక్కిరాల శ్రీనివాసరావు,సర్పంచ్ అంజిబాబు,మాజీ సర్పంచ్ చిటబోయిన రాజకుమార్,రమేష్ రెడ్డి,కన్నూరిశంకర్,దబ్బెట మల్లేష్ మహమ్మద్ గౌస్,ఇరుకుల సంతోష్, బడుగు శీను,బండి సాయి పాల్గొన్నారు.

# భైంసా మున్సిపాలిటీ 2026 ముసాయిదా ఓటర్ల జాబితాలో తీవ్రమైన అక్రమాలు

### - లోపాలు ఉన్నాయని డా. ముష్కం రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు.



జనవరి 7 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తీసుకువచ్చిన విజ్ఞప్తి అని, మీడియా ప్రతినిధుల సహకారం కోశానని తెలిపారు.

అక్రమాల వివరాలు:

- ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన ఓటర్లను హిందూ కుటుంబాల ఇళ్లలో నివసిస్తున్నట్లుగా నమోదు చేయడం
- భైంసా మున్సిపాలిటీ టాక్స్ డిమాండ్ రికార్డుల్లో లేని ఇంటి నంబర్లకు ఓటర్లను నమోదు చేయడం
- భైంసా మున్సిపాలిటీ పరిధిలోకి రాని ఇతర గ్రామాలకు చెందిన ఓటర్లను అక్రమంగా ఓటర్ల జాబితాలో చేర్చడం
- ఒకే కుటుంబానికి చెందిన సభ్యులను వేర్వేరు వార్డుల్లో నమోదు చేయడం

మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి:

- ఈ అంశంపై స్వతంత్రంగా విచారణ చేయవలసిందిగా
- వార్తలు, చర్చలు, డిబేట్ల ద్వారా ప్రజల ముందుకు తీసుకురావలసిందిగా
- భైంసాలో జరుగుతున్న ఓటర్ల జాబితా అక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించవలసిందిగా
- పారదర్శకత, బాధ్యత, న్యాయం సాధించడంలో సహకరించవలసిందిగా

ఈ విషయంలో మీ తక్షణ జోక్యాన్ని కోరుతున్నాను.

సంప్రదించండి: 9440152454, 9010950515